



# విజయభాను






విశాఖపట్నం, శుక్రవారం 11-01-2019 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 42 సంచిక : 105 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## పెట్టుబడులతో వచ్చే విదేశీయులకు
# అందరికీ వెల్‌కం



- సింగపూర్ సహకారంతో గ్యాలరీ నిర్మాణానికి శంకుస్థాపన
- విస్తారమైన వనరులు, నీటి లభ్యత ఉన్నాయి
- ప్రపంచంలో అత్యుత్తమ రాజధాని అమరావతి
- సీఎం చంద్రబాబు నాయుడు

అమరావతి: రాజధానిలో గ్యాలరీ నిర్మాణం సింగపూర్ సహకారంతో ప్రారంభించామని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. స్టార్టప్ ఏరియా ఫేస్1 దగ్గర వెల్‌కం గ్యాలరీకి సీఎం గురువారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ స్కిల్ డెవలెప్‌మెంట్, పరిపాలన వ్యవహారాల్లో సింగపూర్ సహకారం అందిస్తోందని అన్నారు. మాస్టర్ ప్లాన్ రూపకల్పన, నైపుణ్యంలో సింగపూర్ సహకరిస్తోందని, రాజధానిలో నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని చంద్రబాబు తెలిపారు. ఈ-ప్రగతి, రియల్ టైం గవర్నెన్స్ అమలు ద్వారా మంచి పాలన అందిస్తున్నామని, దాదాపు కోటిన్నర ఫిర్యాదులు స్వీకరించి పరిష్కరించినట్లు ఆయన తెలిపారు. బిగ్ డేటా సెంటర్‌ను ఏపీలో అదాని గ్రూప్ ఏర్పాటు చేస్తోందన్నారు. అందుబాటులో విస్తారమైన వనరులు, నీటి లభ్యత ఉందని చంద్రబాబు వెల్లడించారు. రాజధానిలో పరిపాలన భవనాల నిర్మాణం వేగంగా జరుగుతోందని, ట్రంక్ ఇన్ఫ్రా అందుబాటులోకి తరువాయి 2లో..

## గాంధీ మార్గం విద్యార్థులకు
# అనుసరణీయం

- విద్యార్థులకు తొలిగురువు తల్లిదండ్రులు, తర్వాత ఉపాధ్యాయులు
- ఇష్టపడి చదవండి.. కష్టపడి కాదు..
- జిల్లాలోని అన్ని పాఠశాలలకు గాంధీజీ విగ్రహాలు పంపిణీ
- రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం: జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాలను పంపిణీ చేస్తామని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. గురువారం వుడా చిల్డ్రన్ ఎరీనాలో భీమిలి నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు మహాత్మా గాంధీ విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మహాత్మా గాంధీ విగ్రహాలను నెలకొల్పడం వల్ల విద్యార్థులకు మంచి స్ఫూర్తి, ప్రేరణ కలిగే అవకాశాలు మెండుగా ఉంటాయనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. పిల్లలకు తొలిగురువు తల్లిదండ్రులని, అనంతరం పాఠశాలలోని ఉపాధ్యాయులన్నారు. ఉపాధ్యాయులు ఆ మహాత్ముడు నడిచిన మార్గాన్ని, ఆచరించిన విధానాలను, సత్యం, ధర్మం, అహింసల ప్రాశస్త్యాన్ని విద్యార్థులకు తెలియజెప్పడం ద్వారా తరువాయి 2లో..






## స్వార్థంకోసం రాష్ట్రాన్ని
# చిన్నాభిన్నం చేస్తున్నారు



విజయవాడ: తెదేపా, వైకాపా తమ స్వార్థం కోసం రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేస్తున్నాయని జనసేన అధినేత పవన్ కల్యాణ్ మండిపడ్డారు. సీఎం చంద్రబాబు, ప్రతిపక్ష నేత జగన్‌కు అధికారం కోసం తరువాయి 2లో..

# తిరుమల చేరుకున్న వైఎస్ జగన్..

- అలిపిరి నుంచి పాదయాత్ర
- సామాన్య భక్తునిలా క్యూలైన్‌లోనే..
- జననేతకు శ్రీచరణుల దివ్యాసీస్సులు



తిరుపతి: అడుగడుగునా భక్తులకు అభివాదం చేస్తూ.. ఒక సామాన్య భక్తుడిలా అలిపరి మార్గంలో కాలినడకన ముందుకు సాగుతున్న జననేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరుమల చేరుకున్నారు. అలుపులేకుండా పాదయాత్ర నిర్వహించిన జననేత.. తిరుమల మెట్లు ఎక్కడంలోనూ అదే ఉత్సాహాన్ని ప్రదర్శించారు. మెట్ల దారిలో సాటి భక్తులను పలుకరిస్తూ.. వారికి ఆత్మీయంగా అభివాదం చేస్తూ జననేత ముందుకు కదిలారు. తరువాయి 2లో..

## చిన్న వ్యాపారులకు
# జీఎస్‌టీ ఊరట రెట్టింపు

న్యూఢిల్లీ : చిన్న వ్యాపారులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. గురువారం వస్తు, సేవల పన్ను (జీఎస్‌టీ) మండలి సమావేశం అనంతరం ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ మీడియాతో మాట్లాడారు.

జీఎస్‌టీ మినహాయింపు పరిమితిని రెట్టింపు చేసినట్లు తెలిపారు. ఈశాన్య రాష్ట్రాలకు రూ.20 లక్షలకు, మిగతా రాష్ట్రాలకు రూ.40 లక్షలకు పెంచినట్లు తెలిపారు. జీఎస్‌టీ కంపోజిషన్ స్కీమ్ పరిధిని కూడా పెంచినట్లు చెప్పారు. గతంలో ఇది రూ.1 కోటి ఉండేదని, దీనిని రూ.1.5 కోట్లకు పెంచామని పేర్కొన్నారు. ఈ స్కీమ్ పరిధిలోకి చిన్న వ్యాపారులు వస్తారు. వీరు తమ వ్యాపారాల టర్నోవరును బట్టి తక్కువ పన్ను చెల్లించే అవకాశం ఉంటుంది.

కేరళ రెండేళ్ళపాటు రాష్ట్రంలో జరిగే అమ్మకాలపై 1 శాతం పన్ను విధించుకునేందుకు అనుమతి ఇచ్చినట్లు జైట్లీ తెలిపారు.






## సంకల్పయాత్ర కాదు..
# వైకాపా ముగింపు యాత్ర

- జగన్ కాశీయాత్ర చేసుకోవాల్సిందే
- మంత్రి దేవినేని ఉమ

అమరావతి: వైకాపా అధ్యక్షుడు జగన్ ఇక కాశీయాత్ర చేసుకోవడం ఉత్తమం అని మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు అన్నారు. అక్కడకు వెళితే మీరు స్నేహం చేసే మోదీ కూడా తోడవుతారని ఎద్దేవాచేశారు. ప్రజా సంకల్ప యాత్ర ముగింపు సందర్భంగా జగన్ చేసిన ప్రసంగంపై దేవినేని విమర్శలు గుప్పించారు. ఈ మేరకు గురువారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ మాటల్లో ఒక్కటి కూడా వాస్తవం లేదని ఆరోపించారు. గ్రామాల్లో పార్టీలకతీతంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు జరుగుతుంటే అబద్ధాలు ప్రచారం చేస్తారా? అని మండిపడ్డారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిపై ఒక్క మాటైనా మాట్లాడారా? అని నిలదీశారు. నిన్నటి జగన్ ప్రసంగంలో నిరాశ, నిస్పృహ స్పష్టంగా కనిపించిందన్నారు. జగన్, కేసీఆర్, మోదీ కుమ్మక్కయ్యారని ఆరోపించారు. సంకల్పయాత్ర ముగింపు కాదని.. అది వైకాపా ముగింపు యాత్ర అని అన్నారు.

## మరో నెల రోజుల్లో
# మెట్రో ప్రాజెక్టు నివేదిక

విజయవాడ : అమరావతి రాజధాని ప్రాంతంలో మెట్రో ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి సవివరణ నివేదిక మరో నెల రోజుల్లో సిద్ధం కానుంది. రాష్ట్ర ప్రభుత్వానికి ఇప్పటికే మధ్యంతర డీపీఆర్ ఇచ్చిన శిస్ట్రా కన్సార్షియం సర్కార్ ఆలోచనలు, అధికారులు సూచనల మేరకు మార్పులు చేర్పులు చేస్తోంది. మొత్తం 73 కిలోమీటర్ల మేర మూడు కారిడార్లలో మెట్రో ప్రాజెక్టు రానుంది. ప్రాజెక్టును రెండు దశల్లో నిర్మించాలని భావిస్తున్నారు. మొదటి దశలో విజయవాడ నగరంలో, ఆ తర్వాత రాజధాని ప్రాంతానికి అనుసంధానించేలా ప్రణాళిక సిద్ధమవుతుందని అమరావతి మెట్రో రైల్ ఎండీ రామకృష్ణారెడ్డి తెలిపారు.




## కామ్రేడ్ బుద్ధ శ్రీనివాసరావు మృతి సిపిఎం పార్టీకి తీరనిలోటు



విశాఖపట్నంః సిపింఎ పార్టీ అనకాపల్లి మండల కార్యదర్శి కామ్రేడ్ బుద్ధ శ్రీనివాసరావు అనారోగ్యంతో గురువారం తెల్లవారుజామున మృతి చెందారు. ఆయన భౌతిక కాయానికి సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం నివాళులు అర్పించారు. ఆయన మృతికి సిపిఎం పార్టీ విశాఖ జిల్లా కమిటీ తరపున ప్రగాఢ సంతాపాన్ని, వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. శ్రీనివాసరావు సిపిఎం పార్టీ మండల కార్యదర్శిగా, ప్రజాకళారునిగా ప్రజలను చైతన్య పరుస్తూ ఉద్యమాలను నిర్వహించారన్నారు. పీడిత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అశేషమైన కృషిచేశారన్నారు. శ్రీనివాసరావు మృతి సిపిఎం పార్టీకి, ప్రజాతంత్ర ఉద్యమానికి తీరనిలోటన్నారు.తన స్వగ్రామం బట్టపూడిలో జరిగిన అంతిమ యాత్ర, అంత్యక్రియల్లో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు జి.కోటేశ్వరావు, బి.ప్రభావతి, డి.వెంకన్న, జిల్లా కమిటీ సభ్యులు జి.నాయనబాబు, ఎ.బాలకృష్ణ, ఆర్.శంక రావు వి.వి.శ్రీనువాసరావు, ఆర్.ఎస్.ఎన్.మూర్తి, ఆర్.రాము, గనిశెట్టి సత్యన్నారాయణ, కె.ద్రాక్షాయణి, జెవివి రాష్ట్ర అధ్యక్షులు కె.త్రిమూర్తులరెడ్డి, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు భాషా, సీనియర్ నాయకులు అరుణ్‌జీ, గుర్రం రమణ, సన్యాసిరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సిహెచ్.శివాజీల పాటు పార్టీ కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు.

## చమ్మచింత జన్మభూమిలో ఉచిత హోమియో వైద్య శిబిరం



నాతవరం : నాతవరం మండలం చమ్మచింత గ్రామంలో గురువారం జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో చమ్మచింత గ్రామానికి చెందిన సురక్ష హోమియో కేర్ వైద్యులు డాక్టర్ అప్పన దొరబాబు తన సహాయం అందించారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో సుమారుగా 400 మందికి వైద్యం చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ దొరబాబు మాట్లాడుతూ మానవుడికి ఏమి ఉన్నా లేకున్నా ఆరోగ్యం లేకుంటే జీవించడం కష్టతరమన్నారు. మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాలని, ఏ రోగాలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు కాలానుగుణంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ యాదగిరీశ్వరరావు, ఎస్సై సత్యనారాయణ, ఎంపిటిసి కాశపు నూకరాజు, మాజీ సర్పంచ్ కొండబాబు, ఉప సర్పంచ్ నానాజీ, వైసిపి నాయకులు అమ్మన్న, పిహెచ్‌సి చైర్మన్ కాశపు అప్పారావు, పిహెచ్ఎన్. సిలియా, ప్రభుత్వ వైద్యులు డాక్టర్ అనూషరావు, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం అందించడంలో అంగన్వాడీ కార్యకర్తలే కీలకం



గొలుగొండ: అర్హులైన వారికి క్రమం తప్పకుండా పౌష్టికాహారాన్ని అందించడంలో అంగన్వాడీ కార్యకర్తల పాత్ర కీలకమని నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ అడిగర్ల అప్పలనాయుడు అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో జన్మభూమి కార్యక్రమాల షెడ్యూల్‌లో భాగంగా మా ఊరు మా వంటలు(ఫుడ్ ఫెస్టివల్) కార్యక్రమం అంగన్వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు తయారు చేసిన పోషకవిలువలు కలిగిన పిండి వంటలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాల్గన్న ఎఎంసి చైర్మన్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో గర్భిణీలకు బాలింతలకు చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించడంలో అంగన్వాడీ కార్యకర్తల కృషి అమోఘమన్నారు. లబ్ధిదారులకు అందించాల్సిన పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా రుచికరంగా కార్యకర్తలు అందించాలని ఆయన సూచించారు. గ్రామాల్లో మాతా శిశు మరణాలు, చిన్నారుల్లో రక్తహీనత తగ్గడం వెనుక అంగన్వాడీ కార్యకర్తల కృషి ఉందన్నారు. అంగన్ వాడి కార్యకర్తలను ప్రభుత్వం గుర్తించిన కారణంగానే వేతనాల పెంపుదల చేయడం జరిగిందన్నారు. అనంతరం ఫుడ్‌ఫెస్టివల్ కార్యక్రమంలో పిండి వంటలను ప్రదర్శించిన వారికి అధికారులు ప్రోత్సాహకాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ సువర్ణరాజు, తహసిల్దార్ అంబేద్కర్, పరిపాలన అధికారి రవికుమార్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సత్యవతి, పంచాయతీ కార్యదర్శులు, పలు శాఖల మండల స్థాయి అధికారులు, మండలంలో పలు అంగన్వాడీ కేంద్రాల కార్యకర్తలుపాల్గొన్నారు.

# చదువుకొనే రోజుల్లో సైనికుడ్ని అవ్వాలనుకున్నా

## కేంద్ర మాజీ మంత్రి అశోక్‌గజపతిరాజు




మాకవరపాలెం ; నాలుగేళ్లపాటు కేంద్ర పౌరవిమానయాన మంత్రిగా చేపట్టిన పలు సంస్కరణలు దేశ ప్రజలకు ఎంతగానో ఉపయోగ పడ్డాయని, ఈ శాఖ ద్వారా రాష్ట్రంలో పలు అభివృది పనులు చేపట్టడం ఎంతో సంతృప్తి నిచ్చిందని కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు అన్నారు. మాకవరపాలెం అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వ హించిన ప్రగతి-2కె18 కార్యక్ర మానికి అశోక్‌గజపతి రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను యువకుడిగా ఉన్న రోజుల్లో సైన్యంలో చేరాలకున్నానని, కానీ అనివార్య పరిస్థితుల్లో రాజకీయాల్లోకి రావాల్సి వచ్చిందన్నారు. సమాజానికి ఉపయోగపడే విద్యాభ్యాసం చేసినప్పుడే సమాజంలో మంచిపేరు వస్తాయని వివరించారు. ఉపయోగపడే చదువుతో మంచి పనులకు శ్రీకారం చుట్టాలన్నారు.

తూర్పు నావికాదళ ఛీఫ్ కమాండర్ ఎం.ఎస్.పవార్ మాట్లాడుతూ అన్ని రంగాల్లో విజ్ఞానం అభివృద్ధి చెందుతుందని, భవిష్యత్‌లో ఇంజనీరింగ్ విద్యలో సమూల మార్పులకు యువత శ్రీకారం చుట్టాలన్నారు. అనకాపల్లి ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ సైన్యంలో చేరుందుకు యువత ఆసక్తి చూపడంలేదని, దేశానికి సేవ చేసే ఆలోచనతోనే సైన్యంలో చేరాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఎన్‌టీయూ కాకినాడ ఉపకులపతి రామలింగరాజు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.మోహన్‌రావు, ముత్తంశెట్టి ప్రియాంక, ఇమ్మానుయేల్ మినిస్ట్రీస్ అధినేత కె.జీవన్‌రాయ్ తదితరులు పాల్గొన్నారు.

# బాబూ.. నీచ రాజకీయాలు తగదు

**హామీలిచ్చి యువతను మోసగించారు .. వైస్సార్సీపీ నగర యువజన విభాగం అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ**




విశాఖపట్నం : జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్దగురువారం సాయంత్రం యువజన విభాగం అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ ఆధ్వర్యంలో యువత అంతా పెద్ద ఎత్తున చేరుకుని నిన్ను నమ్మం బాబు.. అనే నిరసన కార్యక్రమం నిర్వహించారు...

ఈ సందర్భంగా కొండా రాజీవ్ గాంధీ మాట్లాడుతూ ఎన్నికల హామీలో ఇచ్చిన వాగ్దానాలను మరచి యువతను మోసగించారని విమర్శించారు. బాబు వస్తే జాబు వస్తుందని యువత నమ్మి ఓట్లేస్తే అధికారాన్ని కైవశం చేసుకుని యువత విషయమే మరిచారని ఎద్దేవా చేశారు. యువతకు నిరుద్యోగభృతి ఇస్తామని చెప్పి నేటి వరకు చాలామందికి ఇవ్వలేదని సీఎం బాబు విధానాలను విమర్శించారు. దీనితో యువత భవిష్యత్తును అంధకారంలో నెట్టేసినట్టయిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి యువత అంతా ఏకతాటిపైకి వచ్చి నిన్ను నమ్మం బాబూ.. అంటూ ఏకరవు పెడుతున్నారని చెప్పి ఈ సందర్భంగా తెలియజేశారు. 2014 ఎన్నికల్లో ఇంటికో ఉద్యోగం అంటూ, నిరుద్యోగ భృతి అంటూ, ప్రత్యేక హోదా 15 ఏళ్లు అంటూ ఇలాగ యువత అందరిని కూడా ఆశల పల్లకి ఎక్కించి ఎన్నికల తర్వాత అధికారాన్ని చేపట్టి యువతరాన్ని పాతాళంలోకి నెట్టేసినటువంటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 420 అని ఈ సందర్భంగా తీవ్రంగా విరుచుకుపడ్డారు ఒక్క యువతరమే కాదు ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ఏ వర్గం ఏ జాతీయ మతానికి సంబంధించి నటువంటి ఏ ఒక్కరు కూడా చంద్రబాబు నాయుడు గాని నిన్ను నమ్మను అంటూ రాష్ట్ర వ్యాప్తంగా ఏకరువు పెడుతూ ఉంటే అది చూసి తట్టుకోలేక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పైన అమ్మ సురేషు వైఎస్సార్సీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి పైన అక్కసు వెళ్లగక్కే విధంగా జగన్ కుటుంబం పైన బురద జల్లే విధంగా నిరసన కార్యక్రమాల పేరుతో టిడిపి ఆడుతున్న అటువంటి నీచ రాజకీయాలు చూస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఊరుకోదని ఈ సందర్భంగా హెచ్చరించారు.

జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద టిడిపి పార్టీ వారు జగన్మోహన్ రెడ్డిని అవమానించే విధంగా ఒక కార్యక్రమాన్ని చేపట్టారు. అదే జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిన్ను నమ్మం 420 బాబు అనే కార్యక్రమాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం చేపడుతుందని, ఇదేవిధంగా మళ్లీ రాబోయే రోజుల్లో గాని ఎన్నికలయ్యేంత లోపు గాని ఎప్పుడైనా సరే టిడిపి పార్టీ వారు పిచ్చి పిచ్చి పనులు చేయడం గానీ హద్దుమీరి మాటలు మాట్లాడటం గానీ చేస్తే వారికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ యువజన విభాగం తగిన గుణపాఠం చెప్పి తీరుతుంది అని ఈ సందర్భంగా తెలియజేశారు. వ్యక్తులు అవమానపరిచే విధంగా ప్రవర్తించడం కార్యక్రమాలు చేయడం వంటి రాజకీయాలు చేయకుండా టిడిపి వారు ఉంటే వారి ఒంటికి మంచిదని లేదంటే ప్రతిపక్ష పార్టీగా మేము కాదు రాష్ట్ర ప్రజలందరూ కూడా టిడిపి నాయకులని టిడిపి పార్టీని రాష్ట్రంలో నుంచి తరిమి తరిమి కొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని సందర్భంగా తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో నంబలా ఈశ్వరరావు, వినోద్, జీలకర్ర నాగేంద్ర, తుళ్ళి చంద్రశేఖర్, గుత్తుల నాగభూషణం, దిలీప్, రమణారెడ్డి, గోవింద్, శ్రీనివాస్ భాస్కర్, తీ సత్య, బోర రవికుమార్ రెడ్డి, పోరాపు భాస్కర్, బులెట్ రవి, చిప్పల చందు, మూర్తి,నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్‌పాత్‌లు, తోపుడు బళ్ళు వద్ద డస్ట్‌బిన్లు తప్పనిసరి

## - జివిఎంసి కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం : జివియంసి పరిధిలో మూడవ జోన్ సిటీ సెంట్రల్ పార్క్ ఎదురుగానున్న పుట్‌పాత్‌లను పరిశుభ్రంగా నిర్వహించాలని కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్ర పర్యటన భాగంగా గురువారం ఆయన ఆర్.టి.సి కాంప్లెక్స్ పరిసరాలు సెంట్రల్‌పార్క్, గాంధీవిగ్రహం ప్రాంతాలను సందర్శించి పలుసూచనలు చేశారు. త్వరలో స్వచ్ఛ సర్వేక్షణ్ బృందాలు నగరంలో పర్యటించి పరిశీలించ నున్నందున ఆయా ప్రాంతాలను మరింత పరిశుభ్రంగా, ప్రతి తోపుడు బండి వద్ద డస్ట్‌బిన్లు ఉండేటట్లు చూడాలని కోరారు. స్వచ్ఛ సర్వేక్షణ్ నిబంధనల కను గుణంగా అన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున సిబ్బందిని అభినం దించారు. మరింత చొరవ, అంకిత భావంతో విధులు నిర్వర్తించడం ద్వారా స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ప్రదమ ర్యాంకు లక్ష్యంగా పేర్కొన్నారు. పర్యటనలో మూడవ జోనల్ కమిషనర్ చిట్టిబాబు, ఎ.యం.ఓ.హెచ్ డా,సుధాకర్, ఇ.ఇ గణేష్ కుమార్, ఎసిపి సత్యనారాయణ, ఎ.ఇ కుమారరాజు శానిటరీ ఇన్‌స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# గీతం నర్సింగ్ విద్యార్థినుల ఎన్ఎస్ఎస్ సేవలు



సాగర్‌నగర్: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ నర్సింగ్ ఎన్ఎస్ఎస్ వలంటర్ల ఆద్వర్యంలో గతకొద్ద రోజులుగా విశాఖ నగర శివారు గ్రామాలలో జరుగుతున్న ఎన్.ఎస్.ఎస్. (జాతీయ సేవా పథకం ) కార్యక్రమాలు గురువారం తేది: 10-1-2019న ముగిశాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో నరిసంగ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. కనకలక్ష్మీ మాట్లాడుతూ గ్రామిణ ప్రాంత పిల్లలలో పోషకాహర లోపాలు ఎక్కువగా ఉంటున్నాయి,

ఈ కారణంగా పాఠశాలలో విద్యార్థులకు చిరుధాన్యల ప్రాధాన్యతను నర్సింగ్ విద్యార్థినులు తెలయజేయడం అభినందనీయ మన్నారు. మంచి ఆహరపు అలవాట్లు, పరిసరాల పరిశుభ్రత, హరిత వనాల అభివృద్ధి పై జరిగిన కార్యక్రామాలను కొనసాగించాలని సూచించారు. కార్యక్రమంలు ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎస్. కస్తూరి , నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ప్రతిభకు మరింత ప్రోత్సాహం అవసరం

**ఘనంగా వి.జె.ఎఫ్. - సి.యం.ఆర్. క్రికెట్ సెమీ ఫైనల్స్ ప్రారంభం**



విశాఖపట్నం : వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ - సి.యం.ఆర్. - విస్జ ఆధ్వర్యంలో గురువారం పోర్టు స్టేడియంలో క్రికెట్ సెమీ ఫైనల్ మ్యాచ్‌లు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హెచ్.పి.సి.ఎల్. జనరల్ మేనేజర్ రాజారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల ప్రతిభాపాటవాలను ప్రోత్సహించాల్సిన అవసరం మరింతవుందన్నారు. జర్నలిస్టులు వివిధరంగాల్లో అద్భుతమైన ప్రతిభను కనబరుస్తున్నారన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రతిఒక్కరూ సహకారం అందించాలని ఆయన కోరారు.

గౌరవఅతిథులుగా హాజరైన జనసేన పార్టీ నాయకులు బోలిశెట్టి సత్యనారాయణ, వైఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ పి.వి. రమణమూర్తి, స్నేహజ్యోతి స్వచ్ఛంద సంస్థల అధ్యక్షులు డాక్టర్ జహీర్ అహ్మద్, హెచ్.పి.సి.ఎల్. ఎ.జి.ఎమ్. సుఖీభవ శర్మ తదితరులు మాట్లాడూతూ జర్నలిస్టులతోనే సమాజభివృద్ధి సాధ్యమన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో జర్నలిస్టుల పాత్ర ప్రశంసనీయమన్నారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాల్సిన భాధ్యత ప్రభుత్వాలదేనన్నారు. క్రమం తప్పకుండా రాష్ట్రస్థాయి, ఇంటర్ మీడియా పోటీలు నిర్వహించడంతో పార్టీ సభ్యులకోసం విద్య, వైద్య, వంటి సేవలు అందిస్తున్న జర్నలిస్ట్ ఫోరమ్ పాలకవర్గం అభినంద నీయులన్నారు. వి.జె.ఎఫ్.కు తమ వంతు సహకారం ఎప్పుడు వుంటుందన్నారు.

కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ సభ్యుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. అన్ని పండుగలు నిర్వహించడంతో పాటు వైద్యం, విద్య, క్రీడలకు పెద్దపీట వేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా అతిథిలను ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.

వి.జె.ఎఫ్. ఉపాధ్యక్షులు ఆర్. నాగరాజు పట్నాయక్ జాయింట్ సెక్రటరీ దాడి రవికుమార్, కార్యవర్గసభ్యులు ఇరోతి ఈశ్వరరావు, దొండా గిరిబాబు, శేఖరమంత్రి స్పోర్ట్స్ జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఉమాశంకరబాబు, సాంబశివరావు, భాస్కర్ తదితరులంతా పాల్గొన్నారు.

## టీ 15 క్రికెట్ ఫైనల్స్‌కు నర్సీపట్నం రానున్న డైరెక్టర్ పరశురామ్, బిగ్‌బాల్ విన్నర్

నర్సీపట్నం: అయ్యన్న టి 15 డేఅండ్‌నైట్ మ్యాచ్‌లు ఫ్లడ్ లైట్ వెలుతురులో అయ్యన్న యువసేన అధ్యక్షుడు చింతకాయల విజయ్ ఆధ్వర్యంలో ఉత్సాహవంతమైన వాతావరణంలో జరుగుతున్నాయి. జనవరి 10, 11, 12 తేదీల్లో నర్సీపట్నంలో బాలికల జూనియర్ కాలేజీ గ్రౌండ్స్‌లో 12 తేదీన భారీ ఎత్తున ఫైనల్ మ్యాచ్లో జరుగనున్నాయి. ఫైనల్ రోజున రాష్ట్ర మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, గీతా గోవిందం దర్శకులు పరుశరాం, బిగ్ బాస్ 2018 విన్నర్ కౌశల్ రానున్నారని, కావున నియోజకవర్గంలో ఉన్న నాయకులు అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా విజయ్ కోరారు.

# అభివృద్ధికి చిరునామా టిడిపి

## పరవాడ జన్మభూమిలో ఎమ్మెల్యేబండారు

పరవాడ:అభివృద్ధికి చిరునామా టిడిపి అని స్థానిక శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి అన్నారు. గురువారము అయన మండల కేంద్రమైన పరవాడలో జరిగిన జన్మభూమి మాఊరుకార్యక్రమానికిముఖ్యఅతిథిగా హజరైన్నారు. లబ్దిదార్లుఅందరికీ పెన్సన్లు,రేషన్ కార్డులును, చంద్రన్నసంక్రాంతి కానుకలును అందజేసారు.అనంతరము అయన మాట్లడుతూ రాష్టము అభివృద్ధిపదం వైపుఅడుగులువేస్తుంది అంటేదానిక కారణము చంద్రబాబునాయుడుఅని అన్నారు.గ్రామాలు అబివృద్ధితెలుగుదేశము పార్టితోనేసాద్యపడుతుందనిఅన్నారు.గర్భణీ స్త్రీలుకు శిమాంతాలుచేసారు.ఈకార్యక్రమంలో జిల్లాప్రాదేశిక సభ్యులుపైలజగన్నాదరావు, ఎంపిపి మాసవరపు అప్పలనాయుడు, ఎంపిటిసిసభ్యులుపైలశ్రీనువానురావు,తాజామాజీసర్పంచ్ చుక్కరామునాయుడు,స్పెషల్ అఫీసర్ విజయప్రసాద్ ,తహశీల్దార్ కె.వి.వి.శివ, ఎమ్ .ఇ .ఒ.సునీత,ఎమ్ .డి.ఒ,కరుణాకుమారి, ఇఒఅర్ డి హేమసుందర్ , జిల్లాతెలుగు యువతఅర్గనైజింగ్ కార్యదర్శివియ్యపుచిన్నా, మండలపార్టిప్రెసిడెంట్ బొండాసన్ని దేముడు, టిడిపిసినియర్ నాయకులు పైలసన్యాశిరావుమాష్టర్ ,మండలటిడిపి ప్రదాన కార్యదర్శి పైలరామచంద్ర రావు,జన్మభూమికమిటి మెంబర్ రెడ్డిశ్రీనువాసురావు మరియు మండలములో గలతాజామాజీసర్పంచ్లు, ఎంపిటిసిలు, వివిద శాఖలఅదికార్లు తథితర్లుపోల్గోన్నారు.


**రక్షణ మంత్రిత్వ శాఖ**
**నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం**
**(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)**
**ఇ-టెండరు ప్రకటన**

కోటింగ్ నెం. **ఆర్‌పివైపి/పిఐ/18-19/159**

1. ఎన్‌డి(వి) వద్ద ల్యాబ్ విభాగము కొరకు అయాన్ ఎక్స్చేంజి క్రోమాటోగ్రాఫ్ కల్పనకై ఇ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా డిజిటల్‌గా సీలు చేసిన టెండర్లు కోరుచున్నారు.
2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: **www.defproc.gov.in** నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 3,66,000/-**లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.
3. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **"ఎమ్‌వైపి"** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి 26 జనవరి 19 (1830 గం.లు) లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**davp 10702/11/0177/1819** **డిజిఎమ్ (ఆర్‌పి)**

# బీజేపీలో 100 మంది చేరిక



మాట్లాడుతున్న బిజెపి అసెంబ్లీ సమన్వయకర్త లోకులగాంధీ

కొయ్యూరు : మండలంలో ఎం.మాకవరం పంచాయతీ గ్రామంలో బిజెపి కార్యక్రమం సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా పాడేరు బిజెపి అసెంబ్లీ కన్వీనరు లోకులగాంధీ హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగే అన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వమే భరిస్తుందన్నారు. పింఛన్‌కే ఇచ్చే ప్రతీ రూ.1000తో రూ.800 కేంద్రం భరిస్తుందన్నారు. గృహాలకు ప్రధానమంత్రి రూ.2లక్షలు ప్రకటిస్తే టీడీపీ ప్రభుత్వం ఎన్టీఆర్ గృహాలుగా పేరు మార్చి లక్షన్నర మాత్రం ఇస్తుందని ఆరోపించారు.

జనసేన పార్టీకి చెందిన సుమారు 100 మంది బిజెపిలో చేరారన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు బాగా ఉండటం ఇందుకు కారణమన్నారు. ఈ కార్య క్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కూడా నూకరాజు, ఉపాధ్యక్షులు లోతా అబ్బాయిదొర, ఒబిసి మోర్చ అధ్యక్షులు ఎం.అప్పలరాజు, నాని, రాము పాల్గొన్నారు.



చినవాల్తేర్ 18వవార్డు పరిధిలో గల పాండురంగపురం, రజకవీధిలో గురువారం తెలుగుదేశం నాయకుడు చెల్లుబోయిన గణ రమేష్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు జరిగింది. ఈ కార్యక్రమంలో రజక సంఘం కార్యవర్గం రామారావు, రాంబాబు, శ్రీను, రాజు మరియు రజక సంఘం సభ్యులు సభ్యత్వం చేసుకుని రానున్న రోజులలో తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేస్తామని తెలియజేశారు.

# అభివృద్ధికి చిరునామా టీడీపీ



పరవాడ: జన్మభూమిలోఎమ్మెల్యేబండారు పరవాడ:అభివృద్ధికిచిరునామాటిడిపిఅని స్దానిక శాసన సభ్యులు బండారుసత్యనారాయణ మూర్తి అన్నారు. గురువారము అయన మండలకేంద్రమైనపరవాడలోజరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హజరైన్నారు.లబ్దిదార్లుఅందరికీ పెన్సన్లు,రేషన్ కార్డులును,చంద్రన్నసంక్రాంతికానుకలును అందజేసారు.అనంతరము అయన మాట్లడుతూ రాష్టముఅభివృద్దిపదంవైపుఅడుగులువేస్తుంది అంటేదానికికారణము చంద్రబాబునాయుడుఅని అన్నారు.గ్రామాలుఅబివృద్ది తెలుగుదేశము పార్టితోనేసాద్యపడుతుందనిఅన్నారు.గర్భణీ స్త్రీలుకు శిమాంతాలుచేసారు.ఈ కార్యక్రమంలో జిల్లాప్రాదేశికసభ్యులుపైలజగన్నాదరావు, ఎంపిపి మాసవరపుఅప్పలనాయుడు,ఎంపిటిసిసభ్యులు పైలశ్రీనువాసంరావు,తాజామాజీసర్పంచ్ చుక్కరామునాయుడు, స్పెషల్ అఫీసర్ విజయ ప్రసాద్, తహశీల్దార్ కె.వి.వి.శివ,ఎమ్ఇఒ.సునీత, ఎమ్.డి.ఒ,కరుణాకుమారి,ఇఒఅర్‌డి హేమ సుందర్, జిల్లాతెలుగు యువతఅర్గనైజింగ్ కార్యదర్శివియ్యపుచిన్నా, మండలపార్టిప్రెసిడెంట్ బొండాసన్నిదేముడు, టిడిపిసినియర్ నాయకులు పైలసన్యాశిరావుమాష్టర్ ,మండలటిడిపి ప్రదాన కార్యదర్శి పైలరామ చంద్రరావు, జన్మభూమికమిటి మెంబర్ రెడ్డిశ్రీనువాసురావు, తాజా మాజీ సర్పంచ్లు, ఎంపిటిసిలు, వివిద శాఖల అదికార్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటా హోమ్ కంపోస్టు ఉండాలి



అనకాపల్లి : అనకాపల్లి పట్టణంలో ఇంటింటా హోమ్ కంపోస్టింగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని ఐఎఎస్ అధికారి దినేష్ కుమార్ ఆదేశించారు. జోనల్ కమిస్నర్ బి.రాము ఆధ్వర్యంలో గురువారం పురజనులకు కుండీలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దినేష్ కుమార్ మాట్లాడుతూ అందరూ ఇంట్లో చేతని ఎరువుగా తయారు చేసే దిశగా సహకరించాలని కోరారు. తద్వారా అందరూ ఆరోగ్యం గా ఉంటారని తెలిపారు. ఊరు కూడా పరిశుభ్రంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో 13 వార్డ్ సంకల్ప సొసైటీ ప్రెసిడెంట్ ప్.నాగభూషణం గారు సెక్రటరీ కె.శ్రీ నువాసు గారు 14 వార్డ్ రత్నకుమారి అనకాపల్లి జోనెల్ కోఆర్డినేటర్ దేవి .ఎం.సుగుణ, విశాఖ డీపీఎం జి.ఎల్. నాయుడు గారు ఎసావీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆహ్లాదకరంగా సంక్రాంతి సంబరాలు

విజయనగరం : మన సంప్రదాయాలు, కట్టుబాట్లు, అలవాట్లు విద్యార్ధులకు తెలిననాడు వాటి మనుగడ ఉంటుందని సంక్రాంతి సంబరాలను స్థానిక ప్రముఖ కంటి వైద్యులు కూరెళ్ళ శ్రీనివాసరావు అన్నారు. స్థానిక ఇశూల్ రమణ హైస్కూల్‌లో గురువారం సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. దీనిలో ఏసిటిఓ రమణమూర్తి, కుసుమంచి ఫౌండేషన్ చైర్మన్ కుసుమంచి సుబ్బారావు, పాఠశాల కరస్పాండెంట్ వి.ఎస్.ఎస్.కుమార్ హాజరైయ్యారు. అలాగే విద్యార్ధులు వారి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని ఆహ్లాదకరంగా సంబరాలు నిర్వహించారు.

## అన్నూర్ ప్లే స్కూల్‌లో

# సంక్రాంతి వేడుకలు



కంచరపాలెం : జీవీఎంసీ 40 వ వార్డు పరిధి పార్వతీ నగర్ వద్దనున్న అన్నూర్ ప్లే స్కూల్ లో ముందస్తు సంక్రాంతి వేడుకలు గురువారం ఉదయం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు హరిదాస్ వేష ధారణలో కనువిందు చేశారు. వేడుకల్లో బాగంగా చిన్నారులచే ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమాన్ని స్కూల్ కరస్పాండెంట్ షేక్ ఫరీద్ , ప్రిన్సఫల్ షహరత్ బీబీ ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో చిన్నారులు పాల్గొన్నారు.

## సొసైటీల ద్వారా త్వరలో ధాన్యం కొనుగోళ్లు

రోలుగుంట : రోలుగుంట ప్రాధమిక వ్యవసాయ పరపతి సంఘం నుంచి త్వరలోనే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఆ సొసైటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటరావు తెలిపారు. ప్రభుత్వ వ్యవసాయం, మార్కెటింగ్‌శాఖల ద్వారా రైతుల సౌకర్యార్ధం ధాన్యం కొనేందుకు నిర్ణయం తీసుకుందని ఆయన పేర్కొన్నారు. రైతులు ముందుగా ధాన్యం గింజల నమూనాలను తీసుకురావాల్సి ఉంటుందని, వాటిని పరిశీలించిన తర్వాత ధర నిర్ణయిస్తారని చెప్పారు. ఇందుకు గానూ రైతులు ఆధార్ కార్డు, పట్టా దారు పాసుపుస్తకం, బ్యాంకు ఖాతా పుస్తకం తదితర పత్రాలను అందజేయాల్సి ఉంటుందని వెంకటరావు వివరించారు.

మొదటి పేజీ తరువాయి

## గాంధీ మార్గం విద్యార్థులకు అనుసరణీయం

బాధ్యతాయుతమైన పౌరులుగా వారిని తీర్చిదిద్దాలని మంత్రి కోరారు. మహాత్మా గాంధీజీ ప్రవచించినట్లు చదువులో ఆనందాన్ని పొందితేనే ఉన్నత శిఖరాలను చేరుకుంటారనే విషయాన్ని విద్యార్థులకు తెలియజెప్పాలన్నారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్నారు.

జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ లాలం భవానీ భాస్కర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ ఆశయాలను ప్రతీ ఒక్కరూ ఆచరిస్తూ సత్‌ప్రవర్తనతో నడుచుకోవాలని, సమాజానికి, దేశానికి ఉపయోగపడే మంచి పౌరులుగా ఎదగాలని ఆమె అన్నారు. వివిఎంఆర్‌డిఏ కమిషనర్ పి. బసంత్ కుమార్ మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ రచించిన మై ఎక్స్‌పీరియన్స్ విత్ ట్రూత్ పుస్తకాన్ని చదివానని, దానిలో ఎన్నో భావగర్భిత విషయాలు ఉన్నాయని, వాటిని అన్వయించుకోవాలని అన్నారు.

ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం మాజీ కులపతి ఎం. ముత్యాలనాయుడు మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ ఒక మహోన్నత వ్యక్తని, ఆయన అనుసరించిన సత్యం, ధర్మం, అహింస విధానాల వల్లే మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. భీమిలి నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాలను మంత్రి ఈ సందర్భంగా పంపిణీ చేశారు.

జిల్లా విద్యాశాఖాధికారి లింగేశ్వర రెడ్డి, సర్వశిక్షా అబియాన్ పిఓ సన్యాసిరావు తదితరులతో పాటు భీమిలి నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పెట్టుబడులతో వచ్చే విదేశీయులకు అందరికీ వెల్‌కం

వచ్చిందని చంద్రబాబు పేర్కొన్నారు. రాజధాని నిర్మాణం ఒక అద్భుతమైన అవకాశమని అన్నారు. ప్రపంచంలో అత్యుత్తమ రాజధాని అమరావతి నిర్మాణానికి సింగపూర్ సాయం చేస్తోందన్నారు.

## స్వార్థంకోసం రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేస్తున్నారు

ఆరాటమే తప్ప ప్రజాసంక్షేమం పట్టదని విమర్శించారు. గురువారం ఆయన కడప జిల్లా జనసేన పార్టీ నేతలతో విజయవాడలోని పార్టీ కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. ప్రతిపక్ష నేత జగన్ మాదిరిగా సీఎంను కాల్చేయండి.. చంపేయండి వంటి మాటలు తాను మాట్లాడనన్నారు. తన విమర్శలు సిద్ధాంతపరమైనవే కానీ వ్యక్తిగతంగా కాదని స్పష్టంచేశారు. సంక్రాంతి పండుగ తర్వాత జనసేన సంస్థాగత కమిటీల ఏర్పాటు ఉంటుందని తెలిపారు. జనసేనకు యువత, మహిళలే ప్రధాన బలమని, యువశక్తి రాజకీయ శక్తిగా మారడానికి కొంత సమయం పడుతుందని పవన్ కల్యాణ్ చెప్పారు.

వ్యవస్థలో మార్పుల కోసం జనసైనికులు కృషి చేయాలి

ప్రతిపక్ష నేత జగన్ తీరును జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ తప్పుపట్టారు. జగన్‌లా చంపేయండి, చింపేయండని తానెప్పుడూ మాట్లాడలేదన్నారు. నేను ఏ విమర్శ చేసినా ఆదర్శవంతమైన భాషనే ఉపయోగించానని స్పష్టం చేశారు. కడప జిల్లా నేతలతో పవన్ కళ్యాణ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏపీకి దిశానిర్దేశం చేసేందుకే మూడో పక్షంగా జనసేనను స్థాపించానని వివరించారు. రాజకీయాల్లో ఆధిపత్యం కోసం కాకుండా వ్యవస్థలో మార్పుల కోసం జనసైనికులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువతను రాజకీయ శక్తిగా మార్చే బాధ్యత తీసుకుంటానని వెల్లడించారు. ఐడియాలజీ, ప్రాక్టికాలిటీతో ముందుకెళ్తానని ప్రకటించారు.

ప్రజారాజ్యం పార్టీ కంటే ముందే కామన్ మ్యాన్ ప్రొటెక్షన్ ఫోర్స్ పెట్టినట్లు తెలిపారు. 2003లోనే రాజకీయాల్లోకి రావాలని నిర్ణయించుకున్నానని వెల్లడించారు. కానీ రాజకీయాలు తనకు వ్యాపారం కాదని పేర్కొన్నారు. అధికారం కోసం చూసేవారికి ప్రజాసంక్షేమం పట్ల చిత్తశుద్ధి ఉండదని వ్యాఖ్యానించారు. తెలుగు రాష్ట్రాల్లో డబ్బు ప్రభావిత రాజకీయాలు పెరిగాయన్నారు. ఏపీకి మేలు జరుగుతుందనే మోదీని సపోర్ట్ చేశానని వివరించారు.

## తిరుమల చేరుకున్న వైఎస్ జగన్..

సుదీర్ఘమైన ప్రజా సంకల్ప యాత్రను పూర్తిచేసి చరిత్ర సృష్టించిన ఏపీ ప్రతిపక్ష నేత, వైఎస్సార్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైఎస్ జగన్ గురువారం ఉదయం తిరుపతికి చేరుకున్న సంగతి తెలిసిందే. మధ్యాహ్నం పద్మావతి గెస్ట్‌హౌస్ నుంచి అలిపిరి చేరుకున్న వైఎస్ జగన్.. అక్కడి నుంచి కాలినడక మార్గంలో తిరుమలకు బయలుదేరారు. అలిపిరి పాదాల మండపం వద్ద మెట్లకు మొక్కి జననేత నడక ప్రారంభించారు. అడుగడుగునా భక్తులకు అభివాదం చేస్తూ.. సామాన్య భక్తుడిలా ముందుకుసాగుతున్న ఆయన.. మార్గమధ్యలో ఆంజనేయస్వామిని దర్శించుకుని.. కొబ్బరికాయ కొట్టారు. ఇతర భక్తులకు ఇబ్బంది కలుగకుండా సామాన్య భక్తుడిలా క్యూలైన్‌లో వెళ్లి.. వైఎస్ జగన్ స్వామివారి దర్శనం చేసుకోనున్నారు. స్వామివారి దర్శనం అనంతరం శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి ఆశీస్సులు తీసుకున్నారు. రాత్రికి తిరుమలలో బస చేయనున్న వైఎస్ జగన్.. నేటి ఉదయం ఇడుపులపాయకు చేరుకోనున్నారు.



స్వామి వివేకానంద 155వ జయంతి సందర్భంగా స్థానిక సీతంపేట జివిఎంసి పాఠశాల విద్యార్థులకు స్టీల్ గ్లాసులు మరియు భోజనం ప్లేట్లను పంపిణీ చేస్తున్న ఎన్‌రిచ్ స్వచ్ఛంద సేవా సంస్థ. ఈ కార్యక్రమంలో తిలక్ పట్నాయక్, సన్ మూర్తి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరోజిని, శారద, సురేష్ కుమార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జన్మభూమి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న డిపిఒ కృష్ణకుమారి

నాతవరం : జన్మభూమి కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని డిపిఒ, మండల ప్రత్యేకాధికారి వంగా కృష్ణకుమారి అన్నారు. గురువారం చమ్మచింత, మాధవనగరం గ్రామంలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. చమ్మచింతలో కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ జన్మభూమి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించడమే జన్మభూమి లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శింగంపల్లి సన్యాసిదేముడు, జెడ్పీటీసీ కరక సత్యనారాయణ, తాండవ జలాశయ చైర్మన్ పారుపల్లి కొండబాబు, తహశీల్దార్ కనకారావు, ఎంపిడిఒ యాదగిరీశ్వరరావు, ఆసుపత్రి కమిటీ చైర్మన్ కాశపు అప్పారావు, ఎంఇఒ అమృతకుమార్, ఇతర శాఖల అధికారులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# జన్మభూమి సభలు ద్వారానే ప్రజా సమస్యల పరిష్కారం

విజయనగరం : జన్మభూమి-మాఊరు కార్యక్రమంతోనే అర్హులందరికీ సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతాయని ఎమ్మెల్యే మీసాల గీత, మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ అన్నారు. గురువారం 24, 32, 16, 8, 40 వార్డుల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీసాల గీత, చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ మాట్లాడుతూ జన్మభూమి సభలు ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటిని తక్షణమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. టిడిపి నాలుగున్నరేళ్ల పాలనలో ప్రతీ పేదవారికి సంక్షేమ ఫలాలు అందాయన్నారు. ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పేదప్రజల సంక్షేమమే ధ్యేయంగా తెలుగుదేశం ప్రభుత్వం సుపరిపాలన అందిస్తుందన్నారు. గత పాలకులు చేసిన అభివృద్ధికి, ఈనాలుగున్నరేళ్లలో జరిగిన అభివృద్ధికి తేడాను గుర్తించాలని కోరారు. రాష్ట్రాభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే సాధ్యమన్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలన్నా, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలన్నా మళ్లీ చంద్రబాబునాయుడే సీఎం కావాలన్నారు. రాజధాని లేకుండా, ఎలాంటి నిధులు లేకుండా రాష్ట్ర విభజన జరిగిందని, ఈ పరిస్థితుల్లో ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టిన చంద్రబాబు సమర్థవంతమైన పాలన వలనే రాష్ట్రం అభివృద్ధిపథంలో నడుస్తోందన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆర్‌డిఓ మురళి, కమిషనర్ టి.వేణుగోపాల్, అసిస్టెంట్ కమిషనర్ కనకమహాలక్ష్మి, సిటిప్లానింగ్ అధికారులు శోభన్‌బాబు,



హరిదాసు, ఎంహెచ్‌ఓ దీపక్, ఎంఇ మత్స్యరాజు, డిఇ వంశీ, టిపిఓ రెహ్మాన్, సర్వేయర్ చంద్రశేఖర్, కౌన్సిలర్లు రొంగలి రామారావు, ముద్దాడ చంద్రశేఖర్, ఆల్తి రాధ, రౌతు పద్మ, షేక్ షకీలా, మైలపల్లి పైడిరాజు, కోండ్రు శ్రీను, గార సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభలను విజయవంతం చేయాలి

*- వర్జీనియాకు దీటుగా విశాఖ - జన్మభూమి-మాఊరుపై టెలీకాన్ఫరెన్స్*

*- సీఎం చంద్రబాబు నాయుడు*

అమరావతి: ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రూ.లక్ష కోట్ల పెట్టుబడులతో ఒప్పందాలు జరిగాయని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. 9వ రోజు జన్మభూమి-మాఊరు కార్యక్రమంపై ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రామసభలను విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో లక్షా 26వేల ఉద్యోగాలు కల్పించే పరిశ్రమలు రానున్నాయని చెప్పారు. విశాఖలో డేటా సెంటర్ హబ్, డేటా సెంటర్ పార్కులు, సోలార్ పార్కులు రానున్నాయని.. వర్జీనియాకు దీటుగా విశాఖ మారుతుందని ఆయన అన్నారు. ప్రకాశం జిల్లాలో వివిధ సంస్థలు రూ.24,500కోట్ల పెట్టుబడులు పెట్టనున్నాయని తెలిపారు. ఆసియా పల్ప్ అండ్ పేపర్ మిల్లు వస్తోందని, దీని ద్వారా ప్రత్యక్షంగా 4,500మందికి, పరోక్షంగా 12వేల మందికి ఉపాధి కలగనుందని చెప్పారు. 50వేల మంది రైతులకు దీంతో ప్రయోజనం కలగనుందని సీఎం వివరించారు. రామాయపట్నం పోర్టు, భావనపాడు పోర్టులు రానున్నాయని.. లాజిస్టిక్స్ హబ్‌గా ఏపీ మారనుందన్నారు. ఉత్తరాంధ్ర, రాయలసీమలో పెద్దఎత్తున పరిశ్రమల ఏర్పాటు జరుగుతోందని, వెనుకబడిన జిల్లాలలో సంపద సృష్టిస్తున్నామని చెప్పారు. యువతకు భారీగా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని, వీటన్నింటినీ ప్రజలకు వివరించాలని అధికారులకు సీఎం సూచించారు. టెలీకాన్ఫరెన్స్‌లో జిల్లాల కలెక్టర్లు, నోడల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఏపీలో వాహనాలకు ఇకపై ఒకే సిరీస్ నంబర్లు

అమరావతి: దేశంలోనే ప్రథమంగా ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ సరికొత్త నిర్ణయం తీసుకుంది. ఒక రాష్ట్రం - ఒక నంబర్ విధానం అమలులోకి తీసుకురావాలని నిర్ణయించింది. కొత్త వాహనాల రిజిస్ట్రేషన్‌కు ఒకే సిరీస్ నంబర్ కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వాహనాలకు ఒకే సిరీస్ ఉండేలా చర్యలు తీసుకోనున్నారు. దీంతో వాహనాన్ని ఎక్కడి నుంచైనా రిజిస్ట్రేషన్ చేయించుకునేలా సదుపాయం కలగనుంది. ఏపీ 39 సిరీస్‌తో కొత్త రిజిస్ట్రేషన్‌లు ప్రారంభం కానున్నాయి. ఒకే సిరీస్ విధానంతో రవాణా శాఖకు అధిక ఆదాయం వస్తుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. వాహనదారులకు సమయం, డబ్బు ఆదా అవుతుందని చెప్పారు.

# విజయభాను

## సంపాదకీయం

## పౌరసత్వ బిల్లు

జాతీయ రాజకీయపక్షాలు ప్రాంతీయ భావనలను ఏ మాత్రం పట్టించుకోవని, అవసరమైతే దేశంలోని భిన్నజాతుల ప్రయోజనాలను దెబ్బకొట్టడానికి ఏ మాత్రం వెనుకాడవని పౌరసత్వ (సవరణ) బిల్లు ద్వారా మరోసారి రుజువైంది. అధికారపక్షమైన బీజేపీ అనేక అభ్యంతరాల మధ్య లోక్‌సభలో ఈ వివాదాస్పద బిల్లును ఆమోదింపజేసింది. తమ ప్రాంతంలోనే తాము అల్ప సంఖ్యాకులుగా మారిపోతున్నామనే భయాందోళనలతో అస్సామీయులు కొన్నేండ్లపాటు ఉద్యమించిన నేపథ్యంలో 1985లో ప్రధాని రాజీవ్‌గాంధీ, అఖిల అసోం విద్యార్థి సంఘం సం తకాలతో అసోం ఒప్పందం కుదిరింది. 1971 ప్రాతిపదికగా విదేశీయుల గుర్తింపు జరుగాలనే ది ఈ ఒప్పందంలోని కీలకాంశం. కానీ లోక్‌సభ ఆమోదించిన పౌరసత్వ సవరణ బిల్లు చట్టరూపం దాలిస్తే అసోం ఒప్పందమే నిర్వీర్యమైపోతుంది. 1971 మార్చి 24 అర్ధరాత్రి తర్వాత బంగ్లాదేశ్ నుంచి అసోంలో ప్రవేశించినవారిని గుర్తించడానికి వీలుగా జాతీయ పౌరసత్వ పట్టికను తాజాగా చేయాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలకు కూడా ఈ పౌరసత్వ సవరణ బిల్లు విరుద్ధమైంది. అసలు జాతీయ పౌరసత్వ పట్టికనే ఈ బిల్లు నిరర్థకం చేస్తుంది. కొన్ని మతాల వారికి పౌరసత్వానికి అర్హులుగా చెబుతూ ఒక మతాన్ని మినహాయించడం కూడా లౌకిక విధానాలకు విరుద్ధమనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. పౌరసత్వ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా అసోంతో సహా ఈశాన్యంలోని జాతులన్నీ భగ్గున ఆగ్రహం వ్యక్తం చేశాయి. బంద్‌లు, నిరసనలు వెల్లువెత్తాయి. అసోం గణపరిషత్ బీజేపీతో తెగతెంపులు చేసుకున్నది. బీజేపీకి మిత్రపక్షాలుగా ఉన్న ఇండిజినస్ పీపుల్స్ ఫ్రంట్ ఆఫ్ త్రిపుర, నేషనల్ పీపుల్స్ పార్టీ ఆఫ్ మేఘాలయ, మిజో నేషనల్ ఫ్రంట్ తదితర ప్రాంతీయ పక్షాలన్నీ బిల్లు పట్ల ఆగ్రహంగా ఉన్నాయి. మేఘాలయ, మిజోరం ప్రభుత్వాలు బిల్లును వ్యతిరేకిస్తూ తీర్మానాలు చేశాయి. నాగాలాండ్‌లోని ఎడీపీపీ-బీజేపీ ప్రభుత్వం ఈ బిల్లుపై పునరాలోచించుకోవలసిందిగా కేంద్రాన్ని కోరాలని నిర్ణయించాయి. మిజోనేషనల్ ఫ్రంట్ నాయకుడు, మిజోరం ముఖ్యమంత్రి జోరామ్‌తంగ ఈ బిల్లును ప్రమాదకరమైనదని అభివర్ణించారు. ఈ బిల్లు కనుక చట్టరూపం పొందితే పొరుగున ఉన్న బంగ్లాదేశ్ నుంచి అనేకమంది బౌద్ధ మతస్తులు అక్రమంగా వలసవచ్చిన మిజోరంకు సమస్యలు తప్పవని ఆయన ఆందోళన వెలిబుచ్చారు. అసోంలోని 30 తెగలు ఆందోళనకు మద్దతు ఇచ్చాయి. ఈశాన్య రాష్ట్రాల విద్యార్థి సంఘాలకు ప్రాతినిధ్యం వహించే నెసో (ఈశా న్య విద్యార్థి సంఘం) కూడా బంద్‌కు మద్దతు ఇచ్చింది. అసోంలోని క ృషక్ ముక్తి సంగ్రామ్ సమితి ఆధ్వర్యంలోని దాదాపు డెబ్బయి సంఘాలు అసోం ఆర్థిక దిగ్బంధానికి పిలుపు ఇచ్చా యి. రాష్ట్రం నుంచి పెట్రోలియం, అటవీ ఉత్పత్తులతో పాటు, బొగ్గు, సున్నపురాయి నిక్షేపాల ను బయటకు తరలించకుండా నిరోధిస్తామని ప్రకటించాయి. స్వాతంత్ర్యం వచ్చిన నాటినుంచి ఈశాన్య ప్రాంతంలోని వివిధ జాతులు, తెగలకు ప్రాతినిధ్యం వహిస్తున్న సంఘాలన్నీ ఏకతాటిపై నడిచి ఆందోళన చేపట్టడం ఇదే మొదటిసారి. దేశ విభజన సమయంలో పాకిస్థాన్ నుంచి అనేకమంది పశ్చిమ రాష్ట్రాల్లోకి ప్రవేశించారు. ఇదేరీతిలో తూర్పు పాకిస్థాన్ లేదా బంగ్లాదేశ్ నుంచి రెండు దశల్లో అక్కడి నుంచి వలస సాగింది. అక్కడినుంచి వచ్చిన కొన్ని మతాల వారికి ఆశ్రయం ఇవ్వడాన్ని ఎవరూ వ్యతిరేకించలేదు. కానీ అసోం, ఇతర ఈశాన్య రాష్ట్రాల సమస్య వేరు. ఇక్కడ బెంగాలీల (ఏ మతం వారైనా) సంఖ్య పెరిగిపోవడం, వారి ఆధిపత్యం స్థానికుల ఆందోళనకు కారణం. శరణార్థులు వేరు, చొరబాటుదారుల వేరు. ఈ తేడాను పట్టించుకోకుండా, ప్రధాని మోదీ మత ద ృక్కోణంతో ప్రవేశపెట్టిన పౌరసత్వ సవరణ బిల్లు ఈశాన్య ప్రాంతంలో అనేక సమస్యలకు దారితీస్తుంది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఈశాన్య రాష్ట్రాలను తీవ్ర నిర్లక్ష్యం చేయడం, వారి మనోభావాలను గుర్తించక పోవడం వల్ల అనేక తీవ్రవాద ఉద్యమాలు తలెత్తాయి. ఇప్పటికీ ఇంకా ఈ పోరాటాలు సద్దుమణగలేదు. అసోం మొదలుకొని ఈశాన్యంలోని అనేక సమస్యలు ముదిరిపోయి జటిలం కావడానికి దేశాన్ని ఎక్కువకాలం పరిపాలించిన కాంగ్రెస్ ప్రధాన కారణం. బెంగాలీ లాబీ ఒత్తిళ్ళకు లేదా మతపరమైన ఓటు బ్యాంకు కోసం కాంగ్రెస్ నాయకులు అసోం తదితర ఈశాన్య జాతుల తెగల ప్రయోజనాలకు తీవ్ర నష్టం కలిగించారు. ఇప్పుడు అసోం భాషా సాంస్క ృతిక ప్రయోజనాలను కాపాడుతామని వాగ్దానం చేసి కేంద్రంలో, రాష్ట్రంలో అధికారానికి వచ్చిన బీజేపీ కూడా వలస ప్రజల ఓట్ల కోసం పాకులాడుతూ అదే బాటలో పయనిస్తున్నది.

## పారిశుధ్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి



విజయనగరం : పారిశుధ్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ, కమిషనర్ టి.వేణుగోపాల్ అన్నారు. గురువారం పురపాలక కార్యా లయంలో రెగ్యులర్ పారిశుధ్ధ్య కార్మికులకు బట్టల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ, కమిషనర్ టి.వేణుగోపాల్ మాట్లాడుతూ పారిశుధ్ధ్య కార్మికులు లేకుంటే రోడ్లపై చెత్త, కాలువల్లో మురికి పేరుకుపోయి జనజీవనం స్థంభిస్తుందన్నారు. పారిశుధ్ధ్య కార్మికులు అన్నింటినీ ఓర్చుకొని రోడ్లపైన చెత్త, చెదరాం తొలగించి పరిశుభ్రతను కల్పిస్తున్నారన్నారు. పారిశుధ్ధ్య కార్మికులకు మెరుగైన సదుపాయాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. పారిశుధ్ధ్య కార్మికులకు ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. 279 జీవోతో పురపాలక సంఘంలో పారిశుధ్ధ్యం మెరుగుదలలో మెరుగైన ఫలితాలు లభిస్తున్నాయన్నారు. అలాగే ప్రజలందరూ స్వచ్ఛసర్వేక్షన్-2019 సర్వేలో పాల్గొని పురపాలక సంఘం మెరుగైన ర్యాంకు సాధించేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలందరూ తడి, పొడి చెత్తలను వేరుచేసి పురపాలక వాహనాలకు అందజేయాలని సూచించారు.

అలాగే ప్లాస్టిక్ నియంత్రణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యవంతమైన జీవనం సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఓ డా.దీపక్, కౌన్సిలర్లు రొంగలి రామారావు, కొండ్రు శ్రీను, బొబ్బాది త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



అనకాపల్లి : పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని అనకాపల్లి శాసన సభ్యులు పీలా గోవిందసత్యనారాయణ అన్నారు. పట్టణంలోని వీలిన గ్రామాలైన ఊడేరు, రాజుపాలెం, తదితర గ్రామాల్లో గురువారం జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఈసందర్బంగా ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. అర్హులైన వారందరికి సంక్షేమ కార్యక్రమాలను అందజేయడం జరుగుతుంధని చెప్పారు. కులమత వర్గాలకు పార్టీలకు అతీతంగా అర్హులైన వారికి సంక్షేమ పథకాలను అందించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు.

ముందుగా జన్మభూమి ప్రతిజ్ఞ చేసారు. పలువురికి సంక్షేమ కార్యక్రమాలను అందజేసారు. జీవిఎంసీ జోనల్ కమీషనర్ రాము, ట్రైనీ కలెక్టర్‌తోపాటు గ్రామ నాయకులతోపాటు మళ్ల సురేంద్ర, బొలిశెట్టి శ్రీనివాస రావు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## లంకపేటవాసికి డాక్టరేట్ అవార్డ్



శ్రీకాకుళం : ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉత్సవ రంగ మందిరంలో బుధవారం నిర్వహించిన స్నాతకోత్సవ వేడుకల్లో శ్రీకాకుళంజిల్లా రణస్థలం మండలం లంకపేట గ్రామ నివాసి కిల్లారి కిషోర్ నాయుడుకు ఫార్మసీ రంగంలో మధుమేహంపై చేసిన పరిశోధన కుగాను డాక్టరేట్ అవార్డ్ లభించింది.

ఈయన తండ్రి కిల్లారి రామారావు శ్రీకాకుళం ఐసీడీస్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్నారు. ఆంధ్రవిశ్వ విద్యాలయం లో ఫార్మసీలో పోస్ట్ గ్రాడ్యుషన్ చేసిన కిషోర్ నాయుడు వైద్య రంగంలో అనేక పరిశోధనలు చేశారు.తెలుగు రాష్ట్రాల్లో ఫార్మసీలో ప్రథమ స్థానంలో నిలిచారు.బుధవారం విశాఖపట్నం లో నిర్వహించిన విశ్వవిద్యాలయస్నాతకోత్సవ వేడుకల్లో రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు, ఆంధ్రవిశ్వ విద్యాలయం ఉపకులపతి ఆచార్య నాగేశ్వర రావుల చేతులమీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్నారు. లంకపేట వాసికి డాక్టరేట్ పట్టా రావటంపట్ల రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి కిమిడి కళావెంకట్రావ్, జడ్పీ చైర్మన్ చౌదరి ధనలక్ష్మి ఒక ప్రకటనలో అభినందించారు.

## విజయవంతమైన ఎస్.ఆర్.పురం గ్రామ సభ

### విఎంఆర్‌డిఏ కమిషనర్ బసంత్ కుమార్

విశాఖపట్నం : నగర పరిధిలోని అర్హులైన వారికి ఇళ్ళ నిర్మిచేందుకు పెందుర్తి మండలం ఎస్.ఆర్.పురం లో వి ఏం ఆర్ డి ఏ కమిషనర్ బసంత్ కుమార్ ఆధ్వర్యం లో గురువారం గ్రామసభ నిర్వహించారు. ఎస్.ఆర్.పురం లో 127.46 ఎకరాలను సమీకరించనున్నామని, రైతులు వారి అంగీకారాన్ని ఇచ్చేందుకు ముందుకు రావాలని వి ఏం ఆర్ డి ఏ కమిషనర్ బసంత్ కుమార్ కోరారు . ఈ నెల 22 వరకు అభ్యంతరాలను, అంగీకారాలను స్వీకరిస్తామని, సందేహాలున్నవారు రెవెన్యూ, విఎంఆర్‌డి ఏ అధికారులను సంప్రదించాలన్నారు. అభ్యంతరాలను ఫారం-2 ద్వారా రాత పూర్వకంగా తెలియజేయాలని తెలిపారు. సమీకరించిన భూమిని గృహ నిర్మాణాలకు అభివృద్ధి చేసి అందిస్తామని అన్నారు.

కమిషనర్ బసంత్ కుమార్ పిలుపు మేరకు 177 మంది రైతులు తమ అంగీకారాన్ని తెలుపగ, ఇద్దరు, ముగ్గురు రైక్తులు అభ్యంతరాలను తెలిపారు. త్వరగా ప్లాట్లు అందజేయాలని సమ్మతినిచ్చిన రైతులు కోరారు. ఈ గ్రామ సభ లో చీఫ్ అర్బన్ ప్లానర్ భవాని శంకర్, ఎస్టేట్ అధికారి మురళి, తాసీల్దార్ ప్రసాద్ తదితర రెవెన్యూ అధికారులు పోల్గొన్నారు.

## కవి సమయం

### సమస్యలు

మానవ మస్తిష్కం ఆందోళనలు, ఆవేదనలు
ఆలోచించకపోతే ఏమీ లేదు
ఆలోచిస్తే అన్నీ సమస్యలమయం
రాజకీయ, ఆర్థిక, విద్య, వైద్యరంగాలు
ఏదైతేనేమి అన్ని రంగాలు అస్తవ్యస్తం
నిరాశ నిస్పృహలు, సమస్యల వెతలు
బడా పరిశ్రమల ధాటికి చిన్న పరిశ్రమలు క్లోజ్
ప్రైవేటు పాఠశాలలు మూతబడ్డాయి
ప్రైవేటు, కార్పొరేటు వైద్యాలయాలు
ధనవంతులకు అందుబాటు, బడుగులకు దూరం
ప్రభుత్వ ఆసుపత్రులులో మందులు కొరత
డాక్టర్ల నిర్లక్ష్యం రోగుల ప్రాణాలు హరీ
ప్రశ్నిస్తే, నిలదీస్తే అరెస్టులు కేసులు
'మేడే'లు వస్తుంటాయి, పోతుంటాయి
కార్మికులకు రక్షణ కరువైన కార్మిక చట్టాలు
గ్యారంటీలేని కార్మికుల జీవితాలు
ఉపాధి దొరకని వలస కూలీలు
పాలక పార్టీలు కిరాయి కార్యకర్తలుగా మారారు
ఎటుచూసినా పేదల జీవితం అంథకారమే.

... కవితా రచన
తుంపాల శ్రీరామమూర్తి
సెల్ నెం : 9440260280

## పంచాంగం

మాసం : పుష్య; తిథి : పంచమి సా.4.02; పూర్వాభాద్ర రా.తె.5.22; ఉ.వ.10.06; 11.51.

శుక్రవారం 11 -01 -2019

**మేషం** : పెద్దల ఆరోగ్య సమస్యలను అశ్రద్ధ చేయరాదు. బ్యాంకు వ్యవహారాలు అనుకూలిస్తాయి. పెద్దల ఆరోగ్యం గురించి ఆందోళన చెందుతారు. విద్యార్ధులకు ప్రింటింగ్ రంగాలవారికి సదావకాశాలు లభిస్తాయి. కాంట్రాక్టర్లకు నూతన టెండర్ల విషయంలో పునరాలోచన అవసరం. బంధువులను కలుసుకుంటారు. **వృషభం:** కోర్టు వాదోపవాదాల్లో ప్లీడర్లకు గుర్తింపు లభిస్తుంది. ఉద్యోగస్తులు, ఒత్తిళ్ళు, ఆకర్షణలకు దూరంగా ఉండటం అన్నివిధాలా క్షేమదాయకం. మీ శ్రీమతి సూటిపోటి మాటలు అసహనం కలిగిస్తాయి. దైవ సేవా కార్యాక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. అనుకోకుండా నిరుద్యోగుల యత్నాలు ఒక కొలిక్కి రాగలవు. **మిథునం** :బ్యాంకు వ్యవహారాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల మెళకువ అవసరం. వీలైనంతవరకు మీ పనులు మీరే చూసుకోవటం ఉత్తమం. ఆదాయాన్ని కన్నా ఖర్చులు అధికంగా ఉంటుంది. పత్రికా సిబ్బందికి వార్తల ప్రచురణలో పునారాలోచన మంచిది. విద్యార్థినులకు ఒత్తిడి ఆందోళనలు ఎదుర్కొంటారు. **కర్కాటకం**:వ్యాపారవేత్తలు ప్రస్తుత పరిస్థితిని కొనసాగ నివ్వడం మంచిది. ప్రముఖులను కలుసుకుంటారు. ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. ప్రింటింగ్ రంగాలవారికి సదవకాశాలు లభిస్తాయి. మీ సంతానం మొండివైఖరి మీకెంతో చికాకు కలిగిస్తుంది. హామీలు చెక్కుల జారీల్లో ఏకాగ్రత వహించండి. **సింహం** :విద్యార్ధులు తోటి విద్యార్ధులతో విందులు, వేడుకలలో పాల్గొంటారు. అవసరానికి సరిపడ ధనం సమకూరుట వల్ల ఆర్థిక ఇబ్బంది అంటూ ఏదీ ఉండదు. మీ అవసరాలకు కావలసిన ధనం సమయానికి సర్దుబాటు అవుతుంది. ప్రైవేట్ ఫైనాన్సు సంస్థలో పొదుపు చేయటం మంచిది కాదని గమనించండి. **కన్య** : పెద్దల జోక్యంతో అనుకోకుండా ఒక సమస్య సానుకూలమవుతుంది. పంతాలకు పోకుండా బంధువులతో ఆదరంగా మెలగండి. బంధుమిత్రుల కలయికతో ఉత్సాహం చోటుచేసుకుంటుంది. దంపతుల మధ్య మనస్పర్థలు తలెత్తుతాయి. స్త్రీలకు షాపింగ్ విషయాలలో అపరిచిత వ్యక్తులపట్ల మెళకువ అవసరం. **తుల** : ఆత్మీయుల నుంచి అందిన ఆహ్వానం మిమ్ములను ఇరకాటానికి గురిచేస్తుంది. విలాసవస్తువులు అమర్చుకోవాలనే స్త్రీల కోరికలు నెరవేరుతాయి. చేతి వృత్తులు, చిరు వ్యాపారులకు అన్నివిధాలా కలిసివస్తుంది. ప్రయాణాలలో ఇబ్బందులు తలెత్తుతాయి. నిరుద్యోగలకు రాతపరీక్షలు, ఇంటర్వ్యూలు సత్ఫలితాలనిస్తాయి. **వృశ్చికం** : పాత మిత్రులను కలిసి వారికి శుభాకాంక్షలు అందజేస్తారు. నూతన పరిచయాలు ఉత్సాహాన్నిస్తాయి. ఉద్యోగస్తులకు పైఅధికారుల నుంచి మంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. నూతన వస్త్రప్రాప్తి ప్రముఖుల కలయిక ప్రయోజనకరంగా ఉంటుంది. రుణ విముక్తులు కావడంతో మానసికంగా కుదుటపడతారు. **ధనుస్సు** :రాజకీయ నాయకులు పార్టీ సభ్యులతో కలిసి విందు, వినోదాలలో పాల్గొంటారు. సంఘంలో మీ స్థాయి పెరుగును. పెద్దల ఆరోగ్యం కుదుటపడుతుంది. వ్యాపారరీత్యా దూరప్రయాణాలు చేస్తారు. **మకరం** :ఆర్థికంగా ఎదగాలనే మీ ఆశయం నిదానంగా ఫలిస్తుంది. కుటుంబీకులతో కలిసి విందులు, వినోదాలు, సమావేశాలు ఉల్లాసంగా కలిగిస్తాయి. దైవ, పుణ్య, సేవా కార్యక్రమాల పట్ల ఆసక్తి కనబరుస్తారు. నూతన వస్తువులను కొనుగోలు చేస్తారు. విద్యార్థులు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేస్తారు. ధనం చేతిలో నిలబడటం కష్టమే. **కుంభం** : విద్యార్థులకు హడావుడి, తొందరపాటు తగదు. వస్త్ర, బంగారం, వెండి, లోహ వ్యాపారస్తులకు సంతృప్తి కానవస్తుంది. విందు, వేడుకలలో చురుకుగా పాల్గొని అందరిని ఆకర్షిస్తారు. కళ, క్రీడా, సాంకేతిక రంగాలవారికి ప్రోత్సాహకరం. నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు, రాత పరీక్షలలో మెళ కువ, ఏకాగ్రత అవసరం. **మీనం** : విందులలో పరిమితి పాటించండి. వాహనం ఇతరులకు

## లాఫింగ్ బుద్ధ ఎలాంటి లాభాలు అందిస్తాయి?

## సంకీర్తన

మీ సోషల్ నెట్‌వర్క్‌లో దీన్ని షేర్ చేయండి దీన్ని షేర్ చేయండి దీన్ని ట్వీట్ చేయండి దీన్ని షేర్ చేయండి వ్యాఖ్యలు (0) మెయిల్ చేయండి గుమ్మడికాయలా గుండ్రటి తల.. బానలాంటి పెద్ద పొట్ట.. మనసారా నవ్వుతూ కనిపించే గుండ్రటి ముఖం.. ఈ బొజ్జదేవయ్య ఎక్కడుంటే అక్కడ సిరిసంపదలకు లోటుండదని విశ్వసిస్తారు. అతనెవరో కాదు హ్యాపీ బుద్ధా, లాఫింగ్ బుద్ధా, బుదాయ్‌గా చాలా ఇళ్లలో ఈ వింత రూపం కనిపిస్తూనే ఉంటుంది. అతనే లాఫింగ్ బుద్ధ. లాఫింగ్ బుద్ధ గురించి వినే వుంటారు. లాఫంగ్ బుద్ద ఎక్కడు ఉంటే అక్కడ ఐశ్వర్యం, ఆనందం ఈ రెంటినీ లాఫింగ్ బుద్ధ అందిస్తుంది. అటు ఇంట్లో ఇటు మీ వ్యాపార సంస్థలో లాఫింగ్ బుద్ధను ఉంచుకోవడం వల్ల కుటుంబ పరంగా, వ్యాపారపరంగా మంచి మేలు జరుగుతుంది. మనం ప్రేమించే వారికి మంచి బహుమతి ఇవ్వాలనుకుంటే లాఫింగ్ బుద్ధను కొనిస్తే సరి. పెద్ద పొట్టతో హాయిగా నవ్వుతూ ఉండే బుద్దడు ఆయన. కుండలు పట్టుకుని లేదా వెనుకాల గోతం వేసుకొని ఉన్నట్టుగా ఈ విగ్రహాలు ఉంటాయి. ఇవన్నీ సంపదతో నిండి ఉంటాయని విశ్వాసం. ఈ నిండుమనిషి గురించి ఎన్నో కథలు ప్రాచుర్యంలో ఉన్నాయి. శతాబ్దం కిందట చైనాలో టై పేరుతో బౌద్ధ బిక్షువుగా తిరిగేవాడని చెబుతుంటారు. భుజాన జోలె, చేతిలో బిక్షాప్రాతతో ఉండే ఆయన.. పిల్లలు ఏది అడిగినా జోలెలో నుంచి తీసిచ్చేవాడట. ఉదయాన్నే ఆయన ముఖం చూస్తే.. ఆ రోజంతా హాయిగా గడిచిపోయేదట. జపాన్‌లో లాఫింగ్ బుద్ధాను ఏడుగురు అదృష్ట దేవుళ్లలో ఒకరుగా భావించి పూజించేవారు. థాయ్‌లాండ్‌లోనూ బుదాయ్‌కి బోలెడంత క్రేజ్ ఉంది. ఇక మన దేశంలోనూ లాఫింగ్ బుద్ధను సాక్ష్యాత్తు బోధిసత్వుడి అవతారంగా భావిస్తారు. సంస్కృతంలో మైత్రేయ అని సంబోధిస్తారు. ఈ నవ్వే దైవం విగ్రహం ఎక్కడుంటే అక్కడ కష్టాలు ఉండవని విశ్వసిస్తారు. అందుకే శుభకార్యాలకు లాఫింగ్ బుద్ధుడి ప్రతిమను బహుమతిగా ఇవ్వడం పరిపాటిగా మారింది. అయితే విభిన్న రూపాల్లో ఉండే ఈ విగ్రహాలలో.. ఒక్కో రూపం ఒక్కో రకమైన అదృష్టాన్ని కలిగిస్తుందని చెబుతున్నారు నిపుణులు.



**మరి అది ఎలాగో తెలుసుకుందాం...**

నిల్చుంటే ఆరోగ్యం.. రెండు చేతులు పైకెత్తి.. వాటిలో బంగారు బంతులు మోస్తూ కనిపించే బుదాయ్ ప్రతిమను ఆరోగ్య ప్రదాతగా భావిస్తారు. ఇలాంటి విగ్రహం ఇంట్లో ఉంటే ఆరోగ్యంతో పాటు దీర్ఘాయుష్షు కలుగుతుందట. అయితే ఈ ప్రతిమ తూర్పు దిశకు అభిముఖంగా ఉంచితే మంచిదని చెబుతున్నారు బుదాయ్ ఫాలోవర్స్.ప్రధాన హాల్‌లో పశ్చిమాభిముఖంగా కూడా ఉంచవచ్చు. సువర్ణావకాశం.. బంగారు నాణేల మీద తిష్టవేసి కూర్చున్న లాఫింగ్ బుద్ధా ఇంట్లో ఉంచితే అదృష్టం దరిద్రం పట్టినట్టు పడుతుందట. ఈ ప్రతిమ ఆరోగ్యాన్ని ప్రసాదించడంతో పాటు.. సిరిసంపదలు సమృద్ధిగా కలిగిస్తుందట. కాసులపై కొలువు దీరిన హ్యాపీ బుద్ధాను వాయవ్య దిశలో.. ఉత్తరం లేదా దక్షిణాభిముఖంగా ఉంచాలని సూచిస్తారు వాస్తు పండితులు. బంగారు రంగులో నిగనిగలాడే బుదాయ్ ప్రతిమ నెగెటివ్ సిగ్నల్స్‌ను హరిస్తుందని, ఆదాయం పెంచే అవకాశాలను అందిస్తుందని చెబుతారు. వాయవ్యం దిశలో స్నానాల గది లేదా వంటిల్లు ఉంటే.. అప్పుడు ఈ ప్రతిమను ఆగ్నేయ దిశలో ఉంచితే మేలు.

విన్సద కెరీర్.. డ్రాగన్ టార్టాయిసపై దర్జాగా కూర్చున్న బుద్ధా కెరీర్‌లో విశేషమైన మార్పులకు నాంది పలుకుతాడట. ఆదాయ మార్గాలనూ అమాంతంగా పెంచేస్తాడట. ఇలాంటి విగ్రహాన్ని ఆఫీసులో కూడా పెట్టుకోవచ్చు. ఆఫీస్ క్యాబిన్‌లో మీ కుర్చీకి వెనుకవైపు ఉంచితే కెరీర్ విజయవంతంగా సాగుతుందని చెబుతున్నారు నిపుణులు. ఇంట్లో అయితే ఉత్తర దిశలో ఉంచాలి. పిల్లలకు పెన్నిధి.. చంటిపిల్లలను ఎత్తుకుని కనిపించే హ్యాపీ బుద్ధా ప్రతిమ చూడటానికి ఎంతో ముద్దుగా ఉంటుంది. దీన్ని ఇంట్లో ఉంచడం వల్ల ఇంటిల్లిపాది సుఖసంతోషాలతో తులతూగుతారని విశ్వసిస్తారు. పిల్లల అభివృద్ధి నిరాటంకంగా సాగుతుందట. ఈ ప్రతిమను హాల్‌లో గానీ, బెడ్ రూమ్‌లో గానీ దక్షిణ దిశలో ఉంచడం మంచిది. జ్ఞాన ప్రదాత.. క్రిస్టల్‌తో తయారు చేసిన లాఫింగ్ బుద్ధా జ్ఞానాన్ని పెంచుతుంది. ఈ ప్రతిమను స్టడీ రూమ్‌లో ఉంచితే దాని నుంచి వచ్చే పాజిటివ్ సిగ్నల్స్ పిల్లల మనసును ప్రశాతంగా ఉంచుతుందని నమ్ముతారు. తద్వారా వారి తెలివితేటలు ద్విగుణీకృతం అవుతాయని భావిస్తారు.ఇంటి యజమాని ఆదాయం పెరగాలంటే ఈ విగ్రహాన్ని హాల్‌లో ఈశాన్య దిశలో ఉంచాలి. మరి లాఫింగ్ బుద్దను ఎలాంటి చోట ఉంచాలి? ఇళ్లలో అయితే టివి రూం, కామన్ హాల్‌లలో వీటిని పెట్టాలి మినహా బాత్ రూంలలో, డైనింగ్ హాళ్లలో, డ్రస్సింగ్ రూంలలో పెట్టకూడదని... అలాగే ఈ విగ్రహాన్ని ఎట్టి పరిస్థితిలోనూ కింద పెట్టకూడాదు అలా పెట్టడం వల్ల అనర్థాలు జరిగే ప్రమాదం ఉందంటారు ఫెంగ్ షుయ్ నిపుణులు. ఆఫీసులో, ఇళ్లలో ఎక్కడైనా సరే ద్వార బంధానికి దగ్గర్లో, కానీ ఎదురుగా గానీ సరైన స్థలాన్ని నిర్ణయించి భూమి కనీసం అడుగున్నర ఎత్తులొనైనా ఉంచితే నిత్య సంతోషం అక్కడ తాండవిస్తుందని చెప్తారు. ఇంట్లో సంతోషానికి బలమైన పునాదికి సంకేతంగా ఒక పెద్ద బంగారు తిన్నె మీద కూర్చుని, మరొకరికి ఇచ్చేందుకు చేతిలో బంగారు ముద్దను పట్టుకుని ఉంటాడు.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 Minimum 7 days విజయభాను క్లాసిఫైడ్స్ సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# జన్మభూమితో సమస్యల పరిష్కారం

## టీడీపీ సీనియర్ నేత ఎంవివిఎస్.ప్రసాద్



మాట్లాడుతున్న టీడీపీ నేత ఎంవివి.ప్రసాద్

కొయ్యూరు : జన్మభూమి మా ఊరు కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయని టీడీపీ సీనియర్ నేత ఎంవివిఎస్.ప్రసాద్ అన్నారు. మండలంలో మంప పంచాయతీ మంప గ్రామంలో జరిగితే జన్మభూమి మా ఊరు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చారన్నారు. గతంలో వృద్దులకు పింఛన్ రూ.200 ఉంటే ఇప్పుడు రూ.1000, వికలాంగులకు రూ.1500, 50 సంవత్సరాలు దాటిన ప్రతీ గిరిజనుడికి పింఛన్ మంజూరు చేసిన ఘనత టిడిపికే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో రూ.16వేల కోట్లు ఆర్థిక లోటు ఉన్నప్పటికీ సంక్షేమ పతకాలు ఎక్కడా లోటు లేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్నా రన్నారు. గతంలో పని చేసిన ప్రభుత్వాలు మంప పంచాయతీకి కనీసం పంచాయతీ బిల్డింగ్ కూడా మంజూరు చేయాలని పరిస్థితి ఉంటే నేడు టీడీపీ అధికారంలోకి వచ్చాక ఆయా గ్రామాలను రూ.10లక్షలతో పంచాయతీ బిల్డింగ్ మంజూరు చేస్తామన్నారు. చంద్రన్నబాట పేరుతో సిసి రోడ్లు రూ.49లక్షలో సిసి రోడ్లు వేస్తామన్నారు. అంగన్వాడీ బిల్డింగ్ మంజూరు, మంప నుండి గంగవరంకు బిటి రోడ్డు, మంప నుండి రేవళ్లకు మెటల్ రోడ్డు వేశామన్నారు. ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి జరిగిందంటే అది కేవలం చంద్రబాబు పాలనలో జరిగిందన్నారు. అటువంటి నాయకుడ్ని మనం గెలిపించుకోవాలన్నారు. అలాగే రేవళ్ల గ్రామంలో తహశీల్దార్ నైటింగేల్ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమాల్లో జెడ్పీటీసీ గాడి శ్రీరామ్మూర్తి, మండల ప్రత్యేకాధికారి పార్వతమ్మ, ఎంపిటిసి శివరామరాజు, మాజీ సర్పంచ్ జర్తా బాలరాజు, ఎంపిడిఒ రహమాన్, ఏటిడబ్ల్యూఒ శ్రీనివాసరావు, మంప ఎస్సై శ్రీనివాసరావు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిజంలో గోల్డ్‌మెడల్



ఉరిటి మౌనిక

రాజాం : 2017 విద్యా సంవత్సరంలో రాజాంకు చెందిన ఉరిటి మౌనిక (25) జర్నలిజం విభాగంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి స్వర్ణ పతకం పొందారు. గురువారం కట్టమంచి రామలింగారెడ్డి కాన్వకేషన్ హాల్‌లో జరిగిన 85, 86వ కాన్వకేషన్‌లో ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొ.నాగేశ్వరరావు, రిజిస్ట్రార్ కె.నిరంజన్ మరియు ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖమంత్రి గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మౌనిక స్వర్ణ పతకం అందుకోవడం జరిగింది. రాజాం సెయింట్‌ఆన్స్ స్కూల్‌లో ఉన్నత విద్య పూర్తి చేసిన మౌనిక పిదప జిసిఎస్ఆర్‌లో ఇంటర్మీడియట్ పూర్తి చేసి జర్నలిజంలో బ్యాచ్‌లర్స్ డిగ్రీ కోసం హైదరాబాద్ సెయింట్‌మేరీస్‌కి వెళ్ళింది. ఆంధ్రవిశ్వవిద్యాలయంలో 2015-2017 విద్యాసంవత్సరంలో ఎంజెఎంసిలో ఉత్తీర్ణురా లయ్యింది. తండ్రి ఉరిటి వాసుదేవరావు డోలపేట హైస్కూల్‌లో సెకండరీ అసిస్టెంట్, తల్లి వనజకుమారి రాజాం ఎల్ఐసి ఆఫీస్‌లో హైయర్ సెకండరీ అసిస్టెంట్‌గానూ పనిచేస్తున్నారు.

### సాంకేతికలో

## కేంబ్రిడ్జి గుర్తింపు పొందిన ఆంగ్ల కేంద్రం



మధురవాడ : ఆంగ్ల భాష పై పూర్థిస్థాయిలో పట్టు సాధించాలంటే చదవడం, రాయడం, మాట్లాడడం ,ఎంతో ప్రాధాన్యమైన అంశాలని కేంబ్రిడ్జి ఇంగ్లీష్ లాంగ్వేజ్ అసెస్మెంట్ (రష్యా) మేనేజర్ ఏలిన మార్కోవా అన్నారు. సాంకేతికత ఆవరణలో గల శ్రీనివాస విద్యాపరిషత్లో కేంబ్రిడ్జి గుర్తింపు పొందిన ఆంగ్ల కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు ,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంజినీరింగ్ ,ఎం బి ఏ పూర్తిచేసి విదేశాలలో ఉద్యోగాల సాధనకు వెళ్లేందుకు ఆంగ్ల భాష పరిజ్ఞానం ఎంతో అవసరం అన్నారు. కళాశాల కరెస్పాండెంట్ రాజేంద్ర మాట్లా డుతూ తమ కళాశాలను శిక్షణ కేంద్రంగా ఎంచుకోవడం సంతోషంగా ఉందని ఈ అవకాశమును విద్యార్థులు సద్వినియోగం చేసికోవాలని తెలిపారు. అనంతరం ఒప్పంద పత్రాలు మార్చుకొన్నారు. ఈ కార్య క్రమంలో పాల్గున్నవారు అకౌంట్స్ మేనేజర్ కెవిన్ కోయిన్, కీ అకౌంట్ కన్సల్టెంట్ (సౌత్ ఆసియ) బిందు మేరీ, కళాశాల హెచ్ ఆర్ కె ఎస్ పి రావు తదితరులు పాల్గొన్నారు.

### అన్నూర్ ప్లే స్కూల్‌లో

## సంక్రాంతి వేడుకలు



కంచరపాలెం : జీవీఎంసీ 40 వ వార్డు పరిధి పార్వతీ నగర్ వద్ద నున్న అన్నూర్ ప్లే స్కూల్ లో ముందస్తు సంక్రాంతి వేడుకలు గురువారం ఉదయం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు హరిదాస్ వేష ధారణలో కనువిందు చేశారు. వేడుకల్లో బాగంగా చిన్నారులచే ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమాన్ని స్కూల్ కరస్పాండెంట్ షేక్ ఫరీద్ , ప్రిన్సిఫల్ షహరత్ బీబీ ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో చిన్నారులు పాల్గొన్నారు.

### గంపల గిరిధర్ సమక్షంలో

## పలువురు 'జనసేన'లో చేరిక

విశాఖపట్నం : జనసేన రాష్ట్ర కో కన్వీనర్, దక్షిణ నియోజకవర్గం నాయకులు గంపల గిరిధర్ సమక్షంలో జివియంసి 29వవార్డుకు చెందిన పలువురు జనసేన పార్టీలో గురువారం చేరారు. ఈ సందర్భంగా ఆ వార్డులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గిరిధర్ జనసేన కండువా కప్పి పార్టీలో చేరిన వారిని సాదరంగా స్వాగతం పలికారు. అంతకుముందు పార్టీ జెండాను ఎగురవ్లేసి సెల్యూట్ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు, యువతీ, యువకులు చేరారు. ఈ సందర్భంగా గంపల గిరిధర్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో జనసేన పార్టీ అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా సంక్రాంతి పురస్కరించుకుని పేద మహిళలకు గంపల గిరిధర్ చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, 29వవార్డుకు చెందిన అభిమానులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

### సామాజిక, పాఠశాల భవనాల మంజూరుకు హామీ

కొయ్యూరు :ఎ మండలంలోని ఎం.మాకవరంలో పాఠశాల భవనాలు శిధిలావస్థలో ఉండటంతో పాటు అవి సరిపోకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నామని కె.రామ్మూర్తి, ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరికి విన్నవించారు. గ్రామంలో సామాజిక భవనం మంజూరు చేయాలని ఎమ్మెల్యేని కోరడంతో ఇందుకోసం రూ.10లక్షలు మంజూరు చేసేందుకు ఆమె హామీ ఇచ్చారన్నారు.

# ధియేటర్లలో బ్లాక్ టిక్కెట్లు నియంత్రించాలని ఫిర్యాదు



అనకాపల్లి : నూతన సంవత్సర సంక్రాంతి సందర్భంగా పట్టణంలో సినిమా ధియేటర్లకు విడుదల అవుతున్న నూతన సినిమాలతో సీని ప్రేక్షకుల నుండి బ్లాక్ టికెట్లు అమ్మి సొమ్ము చేసుకుంటున్న ధియేటర్లపై చర్యలు తీసుకుని, బ్లాక్ టికెట్లు అమ్మ కుండా నియంత్రించాలని, సర్వే జన ఐక్యవేదిక వ్యవ స్థాపకులు కోరిబిల్లి పరమేష్, అబ్దుల్ కలాం సేవా సంస్థ వ్యవస్థాపకులు ఆళ్ల ప్రవీణ్ కుమార్, గురువారం పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసారు. వినోదం కోసం ధియోర్లకు వస్తున్న ప్రేక్షకుల వద్ద, బ్లాక్ టికెట్లు, పార్కింగ్, తినుబండారాలు అన్ని ఎక్కువ రేట్లకు డబ్బులు గుంజుతున్నారని, ధియేటర్లలో జరుగుతున్న దోపిడీలను పోలీసులు, రెవెన్యూ అధికారులు అరికట్టాలని, ఈ ఫిర్యాదులో తెలిపారు.

# శ్రీనందనకు తెలుగుబుక్ ఆఫ్ రికార్డ్స్

## జ్ఞాపకశక్తిలో అప్రమేయ ప్రతిభ





విశాఖ సిటీః నాలుగేళ్ల చిన్నారి కేవలం 2 నిముషాల 40 సెకండ్లలో 200 దేశాల రాజధాని పేర్లను చెప్పి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్సును దత్తు శ్రీనందన సాధించింది.

గ్రేటర్ విశాఖకు చెందిన సుజాతనగర్ శ్రీ లక్ష్మీ ప్యారడైజ్‌లో నివాసముంటున్న దత్తు ప్రకాష్, అపర్ణ దంపతుల కుమార్తె శ్రీనందన. స్థానిక పాఠశాలలో యు.కె.జి. చదువు తున్న శ్రీనందన ఇంతవరకు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, వండర్ కిడ్ వైజాగ్ తదితర ప్రతిభా అవార్డులను వరించింది.

ఆ చిన్నారి బాలమేథావికి రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు తన నివాసంలో సత్కరించారు.

# జీవనోపాధికి అవసరమైన రుణాలు బ్యాంకు మంజూరు చేయాలి

## జిల్లా కలెక్టర్ ఎం.జవహర్‌లాల్



విజయనగరం : బ్యాంకుల ద్వారా అందిస్తున్న రుణ సహాయాన్ని సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ ఎం.జవహర్‌లాల్ అన్నారు. గురువారం స్థానిక కంటోన్మెంట్ ఆంధ్రాబ్యాంకు శాఖలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజప కింద లబ్ధిదారులకు రుణ మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ప్రజల జీవనోపాధికి అవసరమైన రుణాలను బ్యాంకులు మంజూరు చేయా3లని కోరారు. బ్యాంకుల రుణ కట్టలేని వారికి పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ చేయూత ఇవ్వాలని అభిలాషిచారు. ఆంధ్రాబ్యాంకు డిప్యూటీ మేనేజర్ కె.రాజేంద్రకుమార్ మాట్లాడుతూ ప్రతి 100 రూపాయల ఆదాయానికి 10 రూపాయలు పొదుపు చేసిన విధంగా ఉండే రాబడిని మించిన ఖర్చును అదుపులోకి తీసుకుంటే రుణ సదు పాయాన్ని తదుపరి తరాలకు కూడా అందించేందుకు వీలుం టుందని అన్నారు. గృహప్రవేశం చేసిన నాటిఆనుండి ప్రతినెల రికవరీ మొదలౌతుందని అన్నారు. సమావేశంలో నాబార్డు ఎజియం గురవయ్య, మెప్మా పిడి అనిల్‌కుమార్, ఆంధ్రాబ్యాంకు సీనియర్ మేనేజర్ నర్సింహరావు, టిడ్కో అధికారులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి జన్మభూమి దోహదం



బాలసంజీవని అందజేస్తున్న ఎంపిపి తదితరులు

నర్సీపట్నం : ప్రజల సమస్యలు పరిష్కారానికి జన్మభూమి మా ఊరు కార్యక్రం దోహదపడుతుందని డివిజన్ జన్మభూమి నోడల్ ఆఫీసర్, నర్సీపట్నం డిఎఫ్ఒ జి.శేఖర్‌బాబు అన్నారు. గురువారం మండలంలో వేములపూడిలో జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఎంపిపి సుకల రమణమ్మ, ఆర్డీవో వి.విశ్వేశ్వరావులు గర్భిణీలకు సీమంతాలు చేశారు. అనంతరం బాలసంజీవని అందజేశారు. సంక్రాంతి కానుకలు, రేషన్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో శేఖర్‌బాబు మాట్లాడుతూ ప్రజాసమస్యలను నేరుగా అడిగి తెలుసుకొని ఆ సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు జన్మ భూమి కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు.

ఆర్డీవో విశ్వేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో వృద్ధాప్య, వితంతు, వికలాంగ పింఛన్లకు ప్రభుత్వం నెలకు రూ.540 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఎంపిపి సుకల రమణమ్మ మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు.

మంత్రి అయ్యన్న పాత్రుడు సహకారంతో మండలాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ జయమాధవి, తహశీల్దార్ వివి.రమణ, ఎంఇఒ సాయిశైలజ, రూరల్ ఎస్సై టి.శ్రీను, మాజీ సర్పంచ్ బోళెం నర్సింహమూర్తి, మండల టీడీపీ అధ్యక్షులు లాలం శ్రీరంగస్వామి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కాలుష్యంపై కఠిన చర్యలు

## ఆర్‌డివో వసంతరాయుడు

పెద్దాపురం : ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే పరిశ్రమలపై కఠిన చర్యలు తప్పవని పెద్దాపురం రెవెన్యూ డివిజనల్ అధికారి వసంతరాయుడు పరిశ్రమల వారిని హెచ్చరించారు. పెద్దాపురం చుట్టుప్రక్కల పరిశ్రమల నుండి వచ్చే రజను, దుర్గంధం వలన ప్రజలకు తీవ్ర అనారోగ్యం కలుగుతుందని, దీనిని అరికట్టవలసిన బాధ్యత పరిశ్రమల యాజమాన్యంపై ఉన్నదని, పరిశ్రమలు, నిరుద్యోగ పరిష్కారానికి ఉపయోగపడాలుగాని, ప్రజలను అనారోగ్యవంతులుగా చేయరాదని హెచ్చరించారు. పొల్యూషన్ బోర్డువారు పరిశ్రమలు, ప్రజల ఆరోగ్యంపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పెద్దాపురం పరిసర ప్రాంత పరిశ్రమలను పరిశీలించి నివేదిక తయారుచేసిన తరువాత, మరొకసారి సమావేశమై కాలుష్యం చర్యలు తీసుకోవడం జరుగునని ఆర్డీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి అత్తార్ అలీ, తహశీల్దార్ బాలసుబ్రహ్మణం, పెనుమాక ఎజ్రా, పరిశ్రమల తరపున కొంతమంది అధికారులు, పరిశ్రమల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అందరికి అందుబాటులో 'అన్నా క్యాంటీన్'

పెద్దాపురం : అధికారపార్టీ ప్రారంభించిన 'అన్నా క్యాంటీన్' అందరికి అందుబాటులో వుండడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పెద్దాపురం పట్టణానికి ప్రముఖ కూడలి అయిన మున్సిపల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఈ క్యాంటీన్ ఉదయం అల్పాహారం అదించడంలోను, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం ఏర్పాటు చేయడంలో పట్టణ ప్రజలు, ముఖ్యంగా పేద ప్రజలు అతి తక్కువ ధరలకు అందించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఉదయమే సరఫరాకు సరిపడిన టోకెన్లు ఇచ్చి, వచ్చిన వారందరికి ఆహారం అందించడంతో పట్టణంలో అన్నా క్యాంటీన్‌కి ప్రజాధరణ పెరిగిందని అంటున్నారు.

### పాడిరైతులకు

## హెరిటేజ్ డెయిరీ సంక్రాంతి బోనస్



అచ్యుతాపురం : మండలంలో ఉద్దపాలెం గ్రామంలో గురువారం అచ్యుతాపురం శాఖ హెరిటేజ్ డెయిరి మేనేజర్ కూండ్రపు శేషు 45 మంది పాడిరైతులకు లక్షా 50 వేలు ,ఎరుకురెడ్డిపాలెం గ్రామంలో 10 మంది పాడిరైతులకు 2 లక్షల 10 వేలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ కూండ్రపు శేషు మాట్లాడుతూ హెరిటేజ్ డెయిరి పాడిరైతుల అభివృద్ధి కోసం పాటుపడుతుందన్నారు. పాలుపోసే పాడిరైతులు ఎటువంటి ప్రీమియం చెల్లించకుండా ప్రమాదంలో మృతిచెందితే 2 లక్షలు ,అంగవైకల్యం వారికి 2 లక్షలు ,సహజ మరణమైతే 25 వేలు రూపాయలు డెయిరి ఇస్తుందన్నారు . పిల్లలు 10 వ తరగతిలో 90 శాతం పైబడి మార్కులు వచ్చిన విద్యార్థులకు 2 వేలు రూపాయలు ఉపకారవేతనం ఇస్తుందన్నారు .ఈ కార్యక్రమంలో అప్పలనాయుడు, ఆర్.గోపి తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రత లేకపోతే చర్యలు...సబ్ కలెక్టర్

అరకులోయ : ముఖ్యమంత్రి దత్తత పంచాయతీ అయిన అరకులోయ టౌన్ షిప్ లో పాడేరు సబ్ కలెక్టర్ వెంకటేశ్వర్ సందర్శించిన సంధర్భంగా అరకులోయ టౌన్ షిప్ చుట్టుపక్కల ప్రాంతం అపరిశుభ్రతగా ఉంటే చర్యలు తప్పవని అరకులోయ టౌన్ షిప్ లో గల దుకాణాదారులకు హెచ్చరించారు అలగే నిర్మాణంలో అక్రమకట్టడాలను వెంటన్ పడగోట్టాలని అరకులోయ తహసీల్దార్ కార్యాలయం సిబ్బందికి సూచించారు.

# అక్రమ రవాణా ....బిట్‌మెన్ సీజ్

## రీజనల్ విజిలెన్స్ అధికారి టి.హరికృష్ణ

విజయనగరం : చట్టవ్యతిరకంగా బిటుమన సల్వ ఉంచి అధికధరకు అమ్ముతున్న వ్యాపారస్థలని దాడి చేసి పట్టుకున్నామని ప్రాంతీయ విజలెన్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి టి.హరికృష్ణ తెలిపారు. లారీ డ్రైవర్లతో కుమ్మక్కు అయి బ్లాక్‌మార్కెట్ ద్వారా దానిని కొనుగోలు చేసి రహస్యస్థావరాల్లో వాటిని దాచి ఎక్కువ ధరకు కొన్ని పరిశ్రమలకు అమ్ముతున్నారని ఆయన తెలిపారు. తన యాజమాన్యానికి తెలపకుండా లారీ డ్రైవర్లు పారిశ్రామిక వేత్తలతో లాలూచి పడి కొన్నేళ్ళుగా ఈ వ్యాపారం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ నిందితులపై ఆయిల్ మాఫియా చట్టం, క్రిమినల్ కేసుతు నమోదు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ దాడిలో సుమారు ఒక లక్షా 12 వేల రూపాయల విలువగల 5వేల 600 లీటర్ల బిటుమెను సీజ్ చేశామని దానిని జిల్లాలోని బొండపల్లి మండలం నెలివాడ గ్రామంలో ఉన్న వివేకానంద ఇండస్ట్రీస్ ఆయిల్‌స అలాగే విజయనగరం మండలం కొండకెరకాం గ్రామంలో ..దత్తిరాజేరు మండలంలోని తోడన్నదొరవలసలో ఏకకాలంలో దాడి చేసి పట్టుకున్నారు. ఈ కేసులో ఎస్.శ్రీనివాసరావు (పారిశ్రామిక వేత్త) ఉన్నారని తెలిపారు. ఈ దాడిలో సదరు శాఖ డిప్యూటి డైరక్టర్ కె.భార్గవరావు నాయడు, కె.కృష్ణ, సిహెచ్ సూర్య త్రినాధరావు, ఏ.జి, డాక్టర్ డివిఎస్,ఎస్.ఎన్.రాజు, డిసిటిఓ ఎస్.తారక రామారావు, రమణ రాజు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## లింక్ ఎక్స్‌ప్రెస్ హాల్టు ఇవ్వాలని వినతి

యలమంచిలి రూరల్ : యలమంచిలి రైల్వేస్టేషన్‌లో లింక్ ఎక్స్‌ప్రెస్‌కి హాల్ట్ సౌకర్యం కల్పించాలని టిడిపి నాయకులు నైదాన రమేష్ కోరారు. ఆయన రైల్వే డివిజనల్ మేనేజర్‌కి ఒక వినతిపత్రాన్ని పంపారు. యలమంచిలిలో ఈ రైలుకు హాల్టు సౌకర్యం కల్పిస్తే దేశ రాజధానికి వెళ్లే ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుందని చెప్పారు.

కో-ప్రొడ్యూసర్ కావలెను
త్వరలో మేము ప్రతిష్టాత్మకంగా నిర్మించబోవు ఫ్యాక్టరీ చిత్రానికి రూ. 5 లక్షల నుండి 15 లక్షల వరకు పెట్టుబడి పెట్టగల కో-ప్రొడ్యూసర్ కావలెను.
9553245023, 9581991533

# తగరపువలసలో జన్మభూమి



భీమునిపట్నం: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతీష్టాత్మకముగా చేపడుతున్న జన్మభూమి మా ఊరు కార్యక్రమం తగరపువలస డివిజన్ 13వ వార్డులో లక్ష్మివారం భీమిలి జోనల్ కమిషనర్ పి.దుర్గా ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి భీమిలి ఇన్ చార్జ్ చిక్కాల. విజయ్ బాబు, డి.ఎల్.డీ.ఏ. చైర్మన్ గాడు వెంకటప్పడులు హాజరు అయ్యారు. తగరపు వలస డివిజన్ ప్రెసిడెంట్ కొప్పల.రమేష్ మాట్లాడుతూ లోటు బడ్జెట్ తో పరిపాలన సాగించినప్పటికి పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలలో ఎక్కడా రాజీ పడకుండా అందుతున్నాయని. అందుకే రాష్ట్రం దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా అతి తక్కువ కాలంలో అభివృద్ధి చెందిందని అన్నారు. ఇందులో మహిళలకు సీమంతాలు చేశారు. ఈ కార్య క్రమంలో చిలకా. నర్సింగరావు, చిల్ల.అప్పల సూరిరెడ్డి, బోర.సూర్యరాయణ, కొసన.సూరి రేడ్డి, దేవుళ్ళు, రవ్వ వెంకటరావు జన్మభూమి కమిటి సభ్యులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా శంకుస్థాపన



భీమునిపట్నం: భీమిలి మండలం సింగనబంధ మధుర మొకర వాని కల్లాలు నుంచి డొకర పేట ఎప్రోచ్ రోడ్డు నుండీ స్మశానవాటిక వరకు సుమారు రూ.35 లక్షలు తో రోడ్ అభివృద్ధికి డి.ఎల్.డీ.ఏ. చైర్మన్ గాడు వెంకటప్పడు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమం లో గాడు వెంకట నారాయణ, గాడు వెంకట్రావు, కరుబుక్త సన్యాసిరావు, డొకర అప్పల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపురం విజ్ఞాన్ లో ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన



భీమునిపట్నం: భీమిలి మండలం లోని తిమ్మాపురం విజ్ఞాన్ విద్యాలయం లో గురువారం వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రెక్టార్ డాక్టర్ వి.మదుసూదనరావు మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు వైజ్ఞానిక రంగంలో ముందుకు దూసుకుపోతున్నారని అన్నారు ఇలాంటి వైజ్ఞానిక ప్రదర్సనల వల్ల ఎంతో ఉపయోగ కరమని తెలిపారు. విజ్ఞాన్ అకాడమీ ఎక్స్ పో 2019 సందర్భంగా ఏర్పాటుచేసిన వైజ్ఞానిక ప్రదర్శన ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమం కు హాజరు అయిన వరల్డ్ రికార్డ్ స్కేటర్ రాణా ఉప్పలపాటి విద్యార్థినీ, విద్యార్థులు తయారు చేసి ప్రదర్శించిన వాటిని చూసి ఆనందపడ్డారు. ఈ కార్యక్రమంలో సి.ఇ.ఓ.పవన్ కృష్ణ ,సి.డి.శ్రీకాంత్, రెక్టర్ ఎస్,బి.రావు, ప్రిన్సిపల్ కె.ప్రసాద్ చంద్ర, ఎం.పద్మావతి, మేనేజర్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భీమిలిలో జన్మభూమి



భీమునిపట్నం: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతీష్టాత్మకముగా చేపడుతున్న జన్మభూమి - మాఊరు కార్యక్రమం భీమిలి డివిజన్ 26వ వార్డు వలందపేట,లో భీమిలి జోనల్ కార్యాలయం ఏ. సి.పి. హరిబాబు అధ్యక్షతన జరిగింది. భీమిలి డివిజన్ అద్యక్షులు గంటా నూకరాజు మాట్లాడుతూ లోటు బడ్జెట్ తో పరిపాలన సాగించినప్పటికి పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలలో ఎక్కడ రాజీ పడకుండా అందుతున్నాయని. అందుకే రాష్ట్రం దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా అతి తక్కువ కాలంలో అభివృద్ధి చెందిందని ఈ వార్డులో వితంతు, వృద్దాప్య, దివ్యాశీగులు మరియు ఒంటరి మహిళలకు ఎన్.టి.ఆర్ భరోసా క్రింద ఫించన్లు ఇవ్వడం జరుగుతున్నాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ సిబ్బంది డి.ఇ.సుధాకర్, టి.పి ఆర్ ఓ శ్రీనివాస్, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ రమణ, 26 వ వార్డు జన్మభూమి కమిటీ సభ్యులు కొనాడ నారాయణరావు, కోనాడ కనకరాజు, అప్పారావు, పోతురాజు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు గిడుతూరి శ్రీనివాసరావు, , గూడుపు రాజు తదితరులు పాల్గొన్నారు.

# చిర్ల సోమసుందరరెడ్డి సేవలు మరువరానివి



రావులపాలెం: మాజీ శాసనసభ్యులు చిర్ల సోమసుందరరెడ్డి జయంతిని పురస్కరించుకొని గురువారం మండలంలో పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు రావులపాలెం వైఎస్సార్ సిపి కార్యాలయం వద్ద వృద్దులకు దుప్పట్లు, అల్పాహారం అందించారు. ఎంతో మందికి రాజకీయ ఓనమాలు నేర్పి భవిష్యత్తును చూపించిన మహోన్నత వ్యక్తి చిర్ల సోమసుందరరెడ్డి అని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సిపి రాష్ట్రకార్యదర్శి కర్రి నాగిరెడ్డి, గొలుగూరి మునిరెడ్డి, దొమ్మేటి అర్జునరావు, అప్పారి విజయకుమార్, గన్నవరపు వెంకట్రావు, ఎంపిటిసీలు కొండేపూడి రామకృష్ణ, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# 19,20లలో పాత్రికేయుల జిల్లాస్థాయి షటిల్ టోర్నమెంట్



కాకినాడ/ పెదపూడి: ఈ నెల 19, 20 వ తేదీలలో పెదపూడి మండలం గొల్లల మామిడాడ లోని ఫ్యామిలీ హెల్త్ క్లబ్ ఇండోర్ స్టేడియంలో జిల్లాలో అక్రిడేషన్ కలిగి ఉన్న పాత్రికేయులకు జిల్లాస్థాయి షటిల్ టోర్నమెంట్ ను నిర్వహించనున్నట్లు ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సలీం తెలిపారు. గురువారం పెదపూడి మండలం గొల్లల మామిడాడలో పెదపూడి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వల్లూరి సత్యనారాయణ, ఉండ్రు సత్యనారాయణలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతిని పురస్కరించుకొని గొల్లల మామిడాడలో పెదపూడి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ షటిల్ టోర్నమెంట్లో జిల్లాలో అక్రిడేషన్ కలిగి ఉన్న పాత్రికేయులు అందరూ పాల్గొనవచ్చన్నారు. ఈ పోటీల్లో పాల్గొనదలచిన పాత్రికేయులు ఈ నెల 15వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు తమ వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. 15 తర్వాత వచ్చే ఎంట్రీలను అనుమతించబోమని తెలిపారు. ఈ పోటీలను సింగిల్స్, డబుల్స్ విభాగంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. డబుల్స్ విభాగంలో ప్రథమ బహుమతి రూ.15 వేల నగదు, ద్వితీయ బహుమతి రూ. 10వేల నగదు, తృతీయ బహుమతి రూ. 5వేల నగదుతో పాటు టోర్నమెంట్ ట్రోఫీలను విజేతలకు అందజేస్తామన్నారు. అదేవిధంగా సింగిల్స్ విభాగంలో ప్రథమ బహుమతి రూ. 10వేల నగదు, ద్వితీయ బహుమతి రూ.5 వేల నగదు, తృతీయ బహుమతి రూ.2500 నగదుతో పాటు ట్రోఫీలను అందజేస్తామన్నారు. ఈ టోర్నమెంట్లో పాల్గొనే పాత్రికేయులు 9291668222, 9133697519 సెల్ నెంబర్లలో ఉదయం 10 గంటలనుండి సాయంత్రం ఆరు గంటల్లోపు తమ పేర్లను నమోదు చేసుకోవచ్చని సలీం కోరారు. ఈ సమావేశంలో ప్రెస్ క్లబ్ సభ్యులు కె సత్తిబాబు, వారణాసి శ్రీనివాసరావు, పసలపూడి సత్యనారాయణ, ఈశ్వర్ రెడ్డి, సూర్య, త్రిమూర్తులు, సత్య తదితరులు పాల్గొన్నారు.

## బాలికోన్నత పాఠశాలలో
# సంక్రాంతి సంబురాలు



రావులపాలెం: స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాలు సాంప్రదాయంగా నిర్వహించారు. బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.బి.ఎస్. పాండు, సుబ్బరాజుల అధ్యక్షతన జరిగిన సంక్రాంతి సంబరాల్లో విశిష్టతను గ్రామ విద్యాభివృద్ధి కమిటీ అధ్యక్షులు పోతంశెట్టి కనికిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భముగా ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలు ఆకట్టుకున్నాయి. కుమారి రోజారాణి, హేమశ్రీల సంగీత, నాట్యకార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు భాస్కర హోటల్ అధినేత గొలుగూరి సత్యనారాయణరెడ్డి, ఆదిరెడ్డి సోదరులు, సత్తి సూరాయణరెడ్డి, సప్తగిరి హేచరీస్ కాకినాడ వారు ప్రెషర్ కుక్కర్, స్టీలు పాత్రలు అందించారు. ఈ కార్యక్రమంలో బాలికల ఎస్ఎమ్‌సి చైర్మన్ సత్తిరాజు, బాలుర ఎస్ఎమ్‌సి చైర్మన్ నందం వీర వెంకట సత్యనారాయణ, పడాల రామకృష్ణారెడ్డి, కర్రి శ్రీనివాసరెడ్డి, పడాల సోమిరెడ్డి, మల్లిడి గోపాలరెడ్డి, మద్దింశెట్ట శ్రీనివాసరావు, రాము గుడిమెట్ల సురేష్ రెడ్డి, కోట సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరు చదువుకోవాలి డా.చప్పిడి



కాకినాడ : పేద...ధనిక తారతమ్యం లేకుండా ప్రతిఒక్కరు విద్యనభ్యసించాలని దీనికి తల్లి దండ్రులు వారి పిల్లలను శ్రద్ధగా చదివించాలని అప్పుడే మన గ్రామం, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని డా.చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు.

కాకినాడ రూరల్ పరకాలవ గ్రామంలో జనసేన ఆరోగ్యయాత్రలో భాగంగా ఉచిత వైద్య శిబిరంనిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 130మందికి మధుమేహ,తదితర వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసారు.జనబాట కార్యక్రమంలో భాగంగా జనసైనికులతో కలిసి ఇంటింటికి వెళ్లి పవన్ కళ్యాణ్‌ను స్థాపించిన జనసేనపార్టీ జనసేన పార్టీ గుర్తు గాజు గ్లాసని గాజు గ్లాసుకు ఓటు వేసి పవన్ కళ్యాణ్‌ను ముఖ్యమంత్రిని చెయ్యాలని కోరారు. అలాగే జనసేన పార్టీ సిద్ధాంతాలు,ఉచిత గ్యాస్, రేషన్‌కి బదులుగా 2500 నుండి 3500 వరకు మహిళల బ్యాంకు ఖాతాలో నగదు జమ చేస్తారని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వై.రామకృష్ణ, వనుం ఉపేంద్రనాథ్, నాగేశ్వరరావు, నూకరాజు, గణేష్, లలిత, వై.సత్యనారాయణ పాల్గొన్నారు.

# విద్యార్థులకు సర్టిఫికెట్ పంపిణి



భీమునిపట్నం: అంతర్జా తీయ హిందీ దివస్ సందర్భంగా స్థానిక పండిట్ జవహర్ లాల్ నెహ్రూ పాఠశాల లో ఆదర్శ హిందీ ప్రేమి మండలి, భీముని పట్నం వారి ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యా యులు దత్తి ఈశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టిడిపి భీమిలి డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు చేతులమీదుగా హిందీ పరిక్షలలో ఉత్తీర్ణులైన 120 మంది విద్యార్థులకు సర్టిఫికెట్ లను అందజేసారు. ఈ సంధర్భంగా నూకరాజు మాట్లాడుతూ హిందీ అవసరం చాలా ఉందని, అందరూ హిందీ నేర్చుకొని ఆదర్శ హిందీ ప్రేమి మండలి అధ్యక్షులు కె.ఎస్.ఆర్.. కృష్ణారావు ఆధ్వర్యంలో పరీక్షలు రాసి సర్టిఫికెట్ లను సాధించాలని హిందీ జాతీయ భాష అని అందువలన అంద రూ హిందీ యొక్క ప్రాముఖ్యతను గుర్తించి నేర్చుకున్నట్లయితే ప్రతీ ఒక్కరూ ఉన్నత స్థానాలకు వెళ్తారని, జవహర్ లాల్ నెహ్రూ భారత ప్రధానమంత్రి గా ఉన్నప్పుడే 1964వ సంవత్సరంలో పార్లమెంట్ లో హిందీ ని జాతీయ భాష గా గుర్తించిందని అన్నారు విద్యార్థుల్లో హిందీ పై అవగాహన కల్పించి వారిలో ఉత్తేజం నింపినందుకు ఆదర్శ హిందీ ప్రేమి మండలి అధ్యక్షులు . కృష్ణారావు ని అభినందించారు.

ఈ కార్యక్రమంలో కాసరపు నాగరాజు, హిందీ పండిట్ బైలపల్లి సత్తిరాజు, ఉపాధ్యాయులు పి. శ్రీనివాస్,ఇతర ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట స్థాయి కబాడీ పోటీలు ముగింపు



భీమునిపట్నం: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ విశాఖపట్నం ఆధ్వర్యంలో 64 వ సి.ఎం.కప్ అండర్ 14 సం లోపు బాలురు మరియు బాలికల కబడ్డీ రాష్ట స్థాయి పోటీలు గురువారం ముగిసాయి.

ఈ పోటిల్లో బాలురు విభాగం లో విన్నర్స్ గా విశాఖపట్నం జట్టు రన్నర్స్ గా శ్రీకాకుళం జిల్లా జట్టులు గెలుపొందాయి. అలాగే బాలికల విభాగంలో విన్నర్స్ గా గుంటూరు జిల్లా జట్టు,రన్నర్స్ గా శ్రీకాకుళం జిల్లా జట్టులు గెలుపొందాయి. విజేతలకు స్థానిక స్థానిక ఎ.యం.జి స్కూల్ గ్రౌండ్ లో జరిగిన ముగింపు కార్యక్రమం కు ముఖ్యఅతిదిగా విచ్చేసిన భీమిలి ఎం.పి.పి. యరబాల క్రిష్ణవేణి ట్రోపిలను అందజేసారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడారంగం అభివృద్ధి కి ప్రభుత్వం సముచిత స్థానం కలిపిస్తున్నట్టు తెలిపారు.జాతీయ అంతర్జాతీయ స్థాయికి క్రీడాకారులు ఎదగాలని అన్నారు. 13 జిల్లా నుంచి వచ్చిన క్రీడా కారులలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన 16 మంది బాలురు 16 మంది బాలికలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కబాడీ జట్టుకు ఎంపిక చేసి ఈ నెలలో బాలికలకు కర్ణాటక లో బాలురులకు పాట్నా లో జరిగే జాతీయస్థాయి పోటీలకు పంపనున్నట్లు. ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా అర్గ నైజింగ్ సెక్రెటరీ లలిత్ కుమార్, తెలిపారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ డి ఇ ఒ ఎస్ . ప్రేమ్ కుమార్, ఎస్,జి.ఎఫ్ వైస్ ప్రసిడెంట్ సురేష్ కుమార్, ఎస్,జి.ఎఫ్ రాష్ట్ర సంచాలకులు మల్లా రెడ్డి, ఎ.యం.జి. ప్రిన్సిపాల్ శ్రీనివాస్ , పి.ఇ.టి.లు తదితరులు పాల్గొన్నారు.

# నలుగురు పేకాట, కోడి పందెం రాయుళ్ళు అరెస్ట్

రావులపాలెం: పేకాట శిబిరంపై దాడి చేసి నలుగురు పేకాట రాయుళ్ళను అరెస్టు చేసినట్లు ఎస్సై సిహెచ్ విద్యాసాగర్ తెలిపారు. మండల పరిధి దేవరపల్లిలో రహస్యంగా పేకాటాడుతున్నారన్న ముందస్తు సమాచారంతో తన సిబ్బందితో దాడి చేసి నలుగురు పేకాట రాయుళ్ళను అరెస్టు చేసామని, వారి వద్దనుండి రూ.18,300/- లు నగదును స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

అలాగే వెదిరేశ్వరంలో కోడిపందాలు ఆడుతున్న నలుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.8,400/- లు నగదు, రెండు కోడి పుంజులను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. వీరిని కొత్తపేట కోర్టులో హాజరు పర్చనున్నట్లు ఎస్సై తెలిపారు.

# సంక్షేమ పథకాలు అందరికీ వివరించాలి



రావులపాలెం: స్థానిక టిడిపి కార్యాలయంలో సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. బుధవారం గ్రామ పార్టీ అధ్యక్షులు వెలగల శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు తీర్మానాలు ఆమోదించారు. 2019-20 సంవత్సరానికి టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంపై అభినందనలు తెలిపారు. అదేవిధంగా జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ఒంటరి మహిళలు, పింఛన్లు, కొత్త రేషను కార్డులకు దరఖాస్తులు అందాయని, ఫిర్యాదులను త్వరిత గతిన మంజూరయ్యేందుకు కృషి చేయాలని తీర్మానించారు. అనంతరం టిడిపి ప్రభుత్వం చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై క్రింది స్థాయి కార్యకర్త వరకు తీసుకు వెళ్ళి క్లిష్ట పరిస్థితుల్లో ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రతి ఒక్కరికి వివరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపై ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో మేడపాటి కాసురెడ్డి, దాసరి వెంకట ప్రసాద్, పి. బులి కొండారెడ్డి, వి.వి.రావు చౌదరి, ఎన్. రామరాజు, పి. తాతయ్య, కోట వెంకటేశ్వరరావు, దాసరి శ్రీనివాసు, పి. సత్యనారాయణ, డి. దుర్గా లక్ష్మి, ఎస్. సోము తదితరులు పాల్గొన్నారు.

# కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

## ఎస్.ఐ. హరీష్ కుమార్



తాళ్లరేవు: సంక్రాంతిని పురస్కరించుకుని కోడి పందాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని కోరంగి ఎస్ఐ హరీష్ కుమార్ హెచ్చరించారు. తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ, పోలీసు శాఖల ఆద్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే పలు గ్రామాల్లో పందేలు నిర్వహిస్తున్న శిబిరాలపై దాడులు చేసి పలువురిని అదుపులోనికి తీసుకున్నామన్నారు. క్షేత్రస్థాయిలో వీఆర్‌వోలు, గ్రామ మిత్ర పోలీసులు పందాలు నిర్వహించేశిబిరాలను గుర్తించి సమాచారమివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కె. కేశవ వర్మ, విఆర్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

# చిత్రలేఖనంలో విద్యార్థి ప్రతిభ



యానాం: స్థానిక రాజీవ్ గాంధీ ఇంగ్లీషు మీడియం పాఠశాల 8వ తరగతి చదువుతున్న పితాని మహేష్ జిల్లా స్తాయిలో మొదటి బహుమతి గెలుచుకున్నారు. 2019 జనవరి 6వ తేదీన రాజమండ్రి ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఫంక్షన్ హాల్‌నందు అంతర్జాతీయ ప్రపంచ శాంతి పోస్టర్ ప్రెయింటింగ్ పోటీల్లో 52 నిముషాల్లో చిత్రీకరించి బహుమతిని గెలుచుకున్నారు. యానాం లయన్స్ క్లబ్ వారు, లయన్స్ జిల్లా 316 బి గవర్నర్ అయిన లింగమల్లు కృష్ణమూర్తి చేతుల మీదుగా జ్ఞాపికను, రూ. 10 వేల నగదు బహుమతిని ప్రదానం చేశారు. ఈ సంవత్సరంలో మహేష్ పాఠశాల పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఫైన్ ఆర్ట్స్ ఉపాధ్యాయుడు ముమ్మిడి శ్రీ వీరనాగ ప్రసాద్, ప్రధానోపాధ్యాయుడు గుత్తుల వెంకట సూర్యనారాయణ, ప్రాంతీయ విద్యా శాఖాధికారి కాలే సాయినాధ్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు నమోదుపై సమావేశం



యానాం: నియోజకవర్గంలోని ఓటరు నమోదు సరళిపై పుదుచ్చేరి ఎన్నికల అబ్జర్వర్, వివిధ పార్టీల నాయకులు అధికారులతో సమావేశం నిర్వహించి చర్చించారు. గురువారం ఉదయం స్థానిక పరిపాలనాధికారి కార్యాలయంలో మునిసిపల్ కమిషనర్ ఇ. గౌరీ సరోజ అధ్యక్షతన, పుదుచ్చేరి ఎన్నికల అబ్జర్వర్ ఎస్.డి. సుందరేశన్, ఎన్నికల సరళి, తీసుకోవలసిన అంశాలపైనా సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పీ నితిన్ గోహాల్, సిఐ గిడ్ల సత్యనారాయణ, ఆసుపత్రి డీడీ ఎంవివిఎస్ ప్రసాద్, విద్యాశాఖాధికారి కాలే సాయినాధ్, వివిధ పార్టీలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



రావులపాలెం: కోనసీమ ముఖద్వారం రావులపాలెంలో వేంచేసియున్న అలివేలు మంగ పద్మావతి ఆండాళ్ సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహొత్సవం ముసలి రామాలయ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. టిటిడి దేవస్థాన కళ్యాణ ప్రాజెక్టు ఓఎస్‌డి సుబ్బారాయుడు, ప్రధానాచార్యులు వేద పండితులు సాయి కృష్ణాచార్యులు శిష్యబృందంల బ్రహ్మత్వంలో

# కన్నుల పండుగగా శ్రీనివాస కళ్యాణం

టిటిడి అన్నమాచార్య ప్రాజెక్టు, స్థానికులు మన్యం సుబ్రహ్మణ్యేశ్వరరావు ఆద్వర్యంలో వేదపండితులచే టిటిడి జిల్లా ధర్మ ప్రచార సభ్యులు జి. నాగరాజు పర్యవేక్షణలో శ్రీనివాస కళ్యాణ మహొత్సవం వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం వేలాది మంది భక్తుల నడుమ అత్యంత వైభవముగా కన్నుల పండుగగా నిర్వహించారు. అఖండ భారత భూమిలో పవిత్ర పుణ్యక్షేత్రాల్లో తిరుమల క్షేత్రం ప్రసిద్ధిమైనదని, ఇచ్చట అర్చామూర్తిగా వెలసిన శ్రీనివాసుడు కలియుగ దైవం నిత్య కళ్యాణం పచ్చ తోరణంగా వెలుగొందే తిరుమల క్షేత్రం కలియుగ వైకుంఠమని, ఈ దివ్య క్షేత్రంలో వెలుగొందుతూ, భక్తులందరినీ కొలిచినంతనే తారతమ్యం లేకుండా స్వామి అనుగ్రహిస్తారని, కళ్యాణ మహొత్సవం తిలకించినంతనే సర్వ పాపాలు హరిస్తాయని, కళ్యాణం విక్షించడం వల్ల ధర్మఫలం, అర్ధ ఫలం, దీక్షా ఫలం, పురుషార్ధ ఫలం పొంది మోక్షాన్ని పొందుతారని పండితులు వివరించారు. అలాగే కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణం చేయించడమే మానవ జీవనానికి పరమావధి అని, కళ్యాణం తిలకించిన వార్కి సకల శుభాలు, సంపదలు పొందుతారని, వైకుంఠంలో మహావిష్ణువు పద ప్రాప్తి కలుగుతుందని తెలిపారు. ఈ కళ్యాణ మహొత్సవంలో స్వామి వార్కి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు మన్యం సుబ్రహ్మణ్యేశ్వరరావు దంపతులు సమర్పించారు. ఆద్యంతం భక్తి పారవశ్యంతో సాగిన కళ్యాణోత్సవం తిలకించడానికి విచ్చేసిన భక్తులు భక్తి పారవశ్యంలో మునిగి తన్మయుగ్దులయ్యారు. అనంతరం శ్రీ వారి దివ్య ప్రసాదం ప్రతి భక్తునికి అందజేసారు. జరిగిన కళ్యాణోత్సవంలో స్వామి వారి సాన్నిధ్యంలో మల్లిడి ఆంజనేయరెడ్డి (సిటి) దంపతులు, మన్యం ప్రదీప్ దంపతులు, వంకాయల పంచముఖి దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పడాల పెద వెంకటరెడ్డి, పోతంశెట్టి కనికిరెడ్డి, మన్యం భాస్కరరావు, మన్యం భాను, మండవిల్లి నగేష్, శ్రీఖాకోళపు సుబ్బారావు, పడాల పరమారెడ్డి, కర్రి రెడ్డియ్య, దొమ్మేటి ప్రభాకరరావు బృందం, శ్రీవారి సేవకులు, టీమ్ లీడర్లు, సత్యసాయి సేవా సమితి సేవా బృందం, అశేష సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీవారి ఆశీస్సులు పొందారు.

# తెదేపాతో పొత్తుపై క్లారిటీ లేదు: రఘువీరా

దిల్లీ: ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్, తెదేపా పొత్తుపై ఈనెల 20లోగా స్పష్టత వస్తుందని ఏపీ పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి తెలిపారు. దిల్లీలో పీసీసీ అధ్యక్షుల సమావేశం ముగిసిన తర్వాత రఘువీరారెడ్డి మీడియాతో మాట్లాడారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడేలోపు అభ్యర్థులను ఖరారు చేయాలని, మేనిఫెస్టో రూపొందించాలని అధిష్ఠానం నిర్ణయించిందని చెప్పారు. పొత్తులపై నిర్ణయం త్వరలో వెల్లడిస్తామని అధిష్ఠానం చెప్పిందని, ఇప్పటి వరకూ ఏపీలో పొత్తులపై క్లారిటీ లేదని వెల్లడించారు.

బూత్‌స్థాయి నుంచి అన్ని కమిటీలను నియమించాలని అధిష్ఠానం ఆదేశించిందని తెలిపారు.

సార్వత్రిక ఎన్నికలకు సిద్ధం కావాలని కోర్‌కమిటీ సూచించినట్లు రఘువీరా చెప్పారు.

# దిల్లీ పోలీసుల ఆధీనంలో సీబీఐ కార్యాలయం

దిల్లీ: అలోక్ వర్మను సీబీఐ డైరెక్టర్ పదవి నుంచి మరోసారి బదిలీ చేస్తూ ఉన్నతస్థాయి కమిటీ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా కేంద్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. గురువారం రాత్రి దిల్లీ పోలీసులు సీబీఐ కేంద్ర కార్యాలయాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. సీబీఐ కార్యాలయం పరిసరాల్లో భద్రత కట్టుదిట్టం చేశారు.సీబీఐ తాత్కాలిక డైరెక్టర్‌గా ఎం.నాగేశ్వరరావుకు కేంద్రం బాధ్యతలు అప్పగించింది. సీబీఐ కొత్త డైరెక్టర్‌ను నియమించే వరకు లేదా తుది ఉత్తర్వులు వెలువడే వరకు నాగేశ్వరరావు బాధ్యతలు నిర్వహిస్తారు. ఇప్పటి వరకు సీబీఐ డైరెక్టర్‌గా ఉన్న అలోక్ వర్మను ఫైర్ సర్వీసెస్ అండ్ హోంగార్డు విభాగానికి డైరెక్టర్ జనరల్‌గా బదిలీ చేశారు. ఇవాళ సాయంత్రం ప్రధాని నేతృత్వంలో ఉన్నతస్థాయి కమిటీ సమావేశమైంది. కమిటీలో సభ్యులుగా లోక్‌సభ ప్రతిపక్షనేత, సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఉన్నారు. సీబీఐ డైరెక్టర్ నియామకంపై దాదాపు రెండు గంటల పాటు ఉన్నతస్థాయి కమిటీ చర్చించింది.

# ఫోను మీది..భద్రత మాది

హైదరాబాద్: చేతిలోంచి జారిపడిపోయి స్మార్ట్‌ఫోన్ టచ్‌స్క్రీన్ పనిచేయడం లేదా! నీళ్లలో పడిపోయి మొత్తం పాడైందా అయితే చింతించాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఇలాంటివారికోసం ప్రముఖ మొబైల్ రిటైల్ విక్రయ సంస్థ సెలెక్ట్..ఫోను మీది-భద్రత మాది అనే నినాదంతో సీ సేఫ్ పేరుతో ప్రత్యేక సేవలను ఆరంభించింది. ఈ సందర్భంగా కంపెనీ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ వై గురు మాట్లాడుతూ...దేశవ్యాప్తంగా కొత్త మొబైల్ కొనుగోలు చేసి కొన్ని రోజుల్లోనే పాడై తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటన్న వారిని ద ృష్టిలో పెట్టుకొని ఈ నూతన సేవలను ఆరంభించినట్లు, తద్వారా ఎంతో మందికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ నూతన సేవల్లోభాగంగా కంపెనీ చెందిన రిటైల్ అవుట్‌లెట్లలో స్మార్ట్‌ఫోన్ కొనుగోలు చేసే సమయంలోనే ఏటీఎం మాదిరిగా ఉండే కార్డులను అందించడం జరుగుతున్నది. నాలుగు రకాల్లో లభించనున్న ఈ కార్డుల్లో పీపీ30 గోల్డ్ కార్డుపై నెల రోజుల పాటు ఎల్‌సీడీ స్క్రీన్‌పై గ్యారెంట్ కల్పించింది. ఇందుకోసం రూ.199 చెల్లించాల్సి ఉంటుంది.












# ఈ ఏడాది వృద్ధి 7.3 శాతం ప్రపంచ బ్యాంక్ అంచనా

వాషింగ్టన్: ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత వ ృద్ధి రేటు 7.3 శాతంగా ఉంటుందని ప్రపంచబ్యాంక్ అంచనావేస్తున్నది. ఆ తర్వాతి రెండు ఆర్థిక సంవత్సరాల్లో సరాసరిగా వ ృద్ధి 7.5 శాతంగా ఉంటుందని తెలిపింది. పెట్టుబడులు, వినియోగంతో పెరుగుదలే దీనికి కారణమని బ్యాంక్ విశ్లేషించింది. అంతేకాక వేగంగా అభివ ృద్ధి చెందుతున్న అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలో భారత్ కొనసాగనున్నదని పేర్కొంది. ఇదే సమయంలో పొరుగు దేశమైన చైనా వ ృద్ధిరేటు 6.2 శాతంగా ఉంటుందని వరల్డ్ బ్యాంక్ అంచనావేస్తున్నది. 2021లో మాత్రం ఇంకా తగ్గి 6 శాతానికి పరిమితం కానున్నదని 2019 సంవత్సరానికిగాను అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థపై విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. గతేడాది విషయానికి వస్తే చైనా 6.5 శాతం వ ృద్ధిని అంచనావేస్తున్న ప్రపంచ బ్యాంక్..ఇదే భారత్ 7.3 శాతంగా ఉండనున్నదని తెలిపింది.

పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీ కారణంగా భారత ఆర్థిక వ్యవస్థ తీవ్ర ఒడిదుడుకులకు లోనవడంతో 2017లో దేశ వ ృద్ధి 6.7 శాతానికి పరిమితం కాగా, ఇదే సమయంలో చైనా 6.9 శాతం నమోదు చేసుకున్నది. దేశీయ వ ృద్ధిలో గతేడాది భారత కంటే చైనా ముందుందని, అయితే ఈ ఏడాది మాత్రం ఆ దేశ వ ృద్ధి మందగిస్తున్నది అంచనావేస్తున్నది. ప్రస్తుతానికి అత్యధిక వ ృద్ధిని నమోదు చేసుకుంటున్న భారత్..భవిష్యత్తుల్లోనే ఇదే జోరు కొనసాగనున్నదని వరల్డ్ బ్యాంక్ ప్రాస్‌పెక్ట్స్ గ్రూపు డైరెక్టర్ అయాన్ కోస్ తెలిపారు. వినియోగంలో పెరుగుదల, పెట్టుబడులు భారీగా పుంజుకోవడంతో ఈ ఏడాది వ ృద్ధి 7.5 శాతానికి ఎగబాకనున్నని చెప్పారు. దేశవ్యాప్తంగా డిమాండ్ ఊపందుకోవడం, నిర్మాణాత్మక సంస్కరణలకు పెద్దపీట వేయడంలోభాగంగా అమలులోకి తెచ్చిన జీఎస్టీ, బ్యాంకులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి భారీ స్థాయిలో నిధుల కేటాయించడం కూడా ఆర్థిక వ ృద్ధి మరింత పరుగులు పెట్టనున్నదని తెలిపింది.

దీనికితోడు ప్రైవేట్ వినిమయం పెరుగుతుండటం, పెట్టుబడులను ఆకట్టుకోవడానికి ఇటీవల ప్రవేశపెట్టిన పాలసీ నిర్ణయాలు పరోక్షంగా దోహదం చేశాయని, ముఖ్యంగా వచ్చే ఏడాది జీడీపీలో కరెంట్ ఖాతాలోటు(క్యాడ్) 2.6 శాతానికి పరిమితంకానున్నదని వెల్లడించింది. ద్రవ్యోల్బణ విషయానికి వస్తే 2 శాతం నుంచి 6 శాతం మధ్యలో ఉంటుందని రిజర్వు బ్యాంక్ అంచనాకు వరల్డ్ బ్యాంక్ జై కొట్టింది.

ఇటీవల అమలులోకి వచ్చిన జీఎస్టీ, పెద్ద నోట్ల రద్దుతో అనాధికార విభాగం నుంచి అధికార విభాగానికి బదిలీ అయ్యేవారు పెరిగారని తెలిపింది. భారత్ నికరంగా ఏడు శాతం వ ృద్ధిని సాధించనున్నదని, భవిష్యత్తులో కూడా ఇంతే స్థాయిలో కొనసాగనున్నదని విలేకరు అడిగిన ప్రశ్నకు కోస్ సమాధానమిచ్చారు. ఈ ఏడాది ఎన్నికల సంవత్సరం కావడంతో నరేంద్ర మోదీ నేత ృత్వంలోని కేంద్ర సర్కార్ సంస్కరణలకు మొగ్గుచూపే అవకాశాలు లేవని ఆయన స్పష్టంచేశారు.

**మూడో అతిపెద్ద వినిమయ మార్కెట్**

ప్రపంచంలోనే మూడో అతిపెద్ద వినిమయ మార్కెట్‌గా భారత్ అవతరించనున్నదని వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్) అంచనా వేసింది. అమెరికా, చైనా తర్వాత భారతీయ కన్జ్యూమర్ మార్కెటేనని బుధవారం ఓ నివేదికలో అభిప్రాయపడింది.

2030 నాటికి ప్రస్తుతమున్న 1.5 లక్షల కోట్ల డాలర్ల నుంచి దాదాపు 6 లక్షల కోట్ల డాలర్లకు కన్జ్యూమర్ మార్కెట్ పెరిగే వీలుందని చెప్పింది.



అణు యుద్ధాలు, పర్యావరణ సమస్యలు

# భవిష్యత్ విపత్తులు

## గీతంలో అమెరికన్ పరిశోధకుడు పీటర్



సాగర్‌నగర్: సమిప భవష్యత్తులో అణుయుద్ధాలు, పర్యావరణ సమస్యలు ప్రపంచ దేశాలకు పెను విపత్తులుగా మారనున్నాయని, అహింసా సిద్ధాంతంతో వీటిని ఎదుర్కోవాలని అమెరికన్ విశ్వవిద్యాలయం న్యూక్లియర్ స్టడీస్ ఇనిస్టట్యూట్ ప్రొఫెసర్ పీటర్ కునికి పేర్కొన్నారు. గీతం స్కూల్ ఆఫ్ గాందీయన్ స్టడీస్‌లో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రధాన ప్రసంగం చేశారు. ప్రస్తుత తరానికి అణుయుద్ధాల వల్ల కలిగే ముప్పుపై సరిఅయిన అవగాహన లేదన్నారు. హిరోషిమా, నాగసాకి పట్టణాల సందర్శించిన అనంతరం అమిరికాలోని యువత నిరాయుధీకరణ, అణ్యాయుధ వ్యతిరేక ప్రచారంలో పాల్గొంటున్నారని తెలిపారు. నెహ్రూ తృతీయ ప్రపంచ ధేశాలను ఈ విషయంపై ఏక తాటిపై నడిపారని ప్రస్తుతం అలాంటి చోరవ అవసరమన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ వై. సత్యానారాయణ , నేషనల్ మారీటైమ్ ఫౌండేషన్ ప్రాంతీయ డైరక్టర్ జి.పద్మజ, ప్రముఖ చరిత్రకారుడు ఎడ్వర్డ్ పాల్ , ఆర్ లక్ష్మీ తదితరులు పాల్గోన్నారు.

భారత్‌లో ఆసీస్ పర్యటన ఖరారు..

# షెడ్యూల్ వివరాలు

న్యూఢిల్లీ: ఆస్ట్రేలియా గడ్డపై ప్రస్తుతం మూడు వన్డేల సిరీస్‌కి సిద్ధమవుతున్న భారత్ జట్టు.. ఈనెల 18న ఆఖరి వన్డే పర్యటనని ముగించనుంది. ఆ తర్వాత న్యూజిలాండ్ పర్యటనకి వెళ్లి.. ?

భారత్ గడ్డపై ఈ ఏడాది ఆస్ట్రేలియా పర్యటన ఖరారైంది. ఐపీఎల్ 2019 సీజన్‌కి ముందు భారత్‌లో పర్యటించనున్న కంగారూలు.. ఇక్కడ రెండు టీ20లు, ఐదు వన్డేల సిరీస్‌ని ఆడనున్నారు. ఈ మేరకు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఈరోజు షెడ్యూల్‌ని విడుదల చేసింది. ఫిబ్రవరి 24న తొలి టీ20 మ్యాచ్ జరగనుండగా..

మార్చి 13న ఆఖరి వన్డే పర్యటన ముగియనుంది. ఆ తర్వాత మార్చి 23 నుంచి ఐపీఎల్ 2019 సీజన్ ప్రారంభంకానున్న విషయం తెలిసిందే. 2017లో మాజీ కెప్టెన్ స్టీవ్‌స్మిత్ నాయకత్వంలో ఆస్ట్రేలియా జట్టు ఆఖరిసారి భారత్‌లో పర్యటించింది.

ఆస్ట్రేలియా గడ్డపై ప్రస్తుతం మూడు వన్డేల సిరీస్‌కి సిద్ధమవుతున్న భారత్ జట్టు.. ఈనెల 18న ఆఖరి వన్డే పర్యటనని ముగించనుంది. ఆ తర్వాత న్యూజిలాండ్ పర్యటనకి వెళ్లి.. అక్కడ ఈనెల 23 నుంచి ఫిబ్రవరి 10 వరకూ ఐదు వన్డేలు, మూడు టీ20లను ఆడనుంది. ఆ తర్వాతే ఫిబ్రవరి 24 నుంచి ఆస్ట్రేలియాతో సిరీస్ ఆడుతుంది.

తొలి టీ20 బెంగళూరు వేదికగా ఫిబ్రవరి 24న, రెండో టీ20 విశాఖపట్నం వేదికగా 27న, తొలి వన్డే హైదరాబాద్ వేదికగా మార్చి 2న, రెండో వన్డే నాగ్‌పూర్ వేదికగా మార్చి 5న, మూడో వన్డే రాంచీ వేదికగా మార్చి 8న, నాలుగో వన్డే మొహాలి వేదికగా మార్చి 10న, ఐదో వన్డే ఢిల్లీ వేదికగా మార్చి 13న జరగనుంది.

నాయీ బ్రాహ్మణులకు

# డబుల్ బెడ్‌రూం గృహాలు

## 50 ఏళ్లకే ఫింఛన్లు... సీఎం దృష్టికి తీసుకెళతాం

## 2022 నాటికి ప్రతీ ఒక్కరికీ సొంతగూడు

## ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్



విశాఖపట్నం : నాయీ బ్రాహ్మణులకు డబుల్‌బెడ్‌రూం గృహాలు అందిస్తామని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ భరోసా ఇచ్చారు. గృహాలు కావలసిన వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విశాఖ దక్షిణం, 25వవార్డు, దీన్ షాదీకానా ఎదురు వీధిలో రూ.28 లక్షలు ఎమ్మెల్యే నిధులతో నిర్మించిన నాయీ బ్రాహ్మణుల సామాజిక భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయీ బ్రాహ్మణులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. మంగళ వాయిద్యాలతో ఘనంగా ఊరేగింపు జరిపారు. నాయీ బ్రాహ్మణులకు 50 ఏళ్లకే పింఛన్లు అందించే విషయం సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళతామని భరోసా ఇచ్చారు. దీనిపై అసెంబ్లీలో కూడా మాట్లాడతానన్నారు. నాయీ బ్రాహ్మణులకు రాజకీయ నాయకత్వం అందిస్తామని హామీ ఇచ్చారు. విశాఖ దక్షిణంలో సొంత గూడు లేని నిరుపేదలు ఎక్కువగా ఉన్నారని ఎమ్మెల్యే తెలిపారు. వారికి సొంత గూడు అందించడం కోసం ప్రభుత్వం భారీ ఎత్తున గృహాలు నిర్మిస్తుందని, ముదపాకలో 200 ఎకరాల్లో పేదలకు ఇళ్లు నిర్మిస్తున్నామన్నారు. గతంలో ఎన్నడూ లేని స్థాయిలో సిఎం చంద్రబాబు విశాఖలో ఇళ్ల పట్టాలు అందించారని గుర్తు చేశారు. పేదల కోసం డబుల్ బెడ్‌రూం, సింగిల్‌బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే చాలామందికి ఇళ్లు కేటాయించడం జరిగిందని, త్వరలోనే భారీ సంఖ్యలో గృహ ప్రవేశాలకు రంగం సిద్ధమైందన్నారు. 2022 నాటికి ప్రతీ ఒక్కరికి ఇల్లు అందిస్తామన్నారు.



ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు త్రినాధరావు, కుమారస్వామి, చిన్నా, ప్రసాద్, 25వవార్డు టీడీపీ అధ్యక్షుడు వాసుపల్లి దానేష్, మైలపల్లి శ్రీను, తిత్తి సాయిబలరాం, కొల్లి సింహాచలం, హనీఫ్, బాబ్జీ, గోడి నర్సింహాచారి, నరవ పైడిరాజు, బోదిలపాటి ఉమామహేశ్వరరావు, పిల్లి వెంకటరమణ, సిహెచ్‌వి. సత్యనారాయణ, చింతకాయల వాసు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ వ్యక్తీ పారిశ్రామికవేత్తగా ఎదగాలి

## మంత్రి గంటా శ్రీనివాసరావు



రాంబిల్లి : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతి నుండి ఆరో విడత జన్మభూమి విద్యుత్ పరిశ్రమలు ఉపాధి మరియు నైపుణ్యాభివృద్ధిలో భాగంగా ఎంఎస్ఎంఈ పార్కులకు సంబంధించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశ్రామిక రంగంలో రాష్ట్రాన్ని భారతదేశంలో మొదటి స్థానంలో నిలపాలని తన లక్ష్యమన్నారు. రాష్ట్రంలో గల ప్రతి ఇంటిలో ప్రతి వ్యక్తి పారిశ్రామిక వేత్తగా ఎదగాలన్నారు. మానవ శక్తికి అదనంగా కంప్యూటర్శక్తి యాడ్ అయితే కొన్ని వందల సొల్యూషన్స్ సాల్వ్ అవుతాయన్నారు. .చిన్న పరిశ్రమలు ఎక్కువగా రావాలి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల అభివృద్ధికి ఆదరణ పథకంద్వారా ఆధునిక పరికరాలను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. లోకల్ గ్రిడ్ పెట్టి సోలార్. ఎనర్జీని ఉత్పత్తి చేయడం జరుగుతుందన్నారు. అన్ని గ్రామాలలో ఎల్ఈడి వీధి దీపాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మార్కెటింగ్ చేసుకునే విధంగా రూపొందించడం జరిగింది అన్నారు. కర్నూలుకు చెందిన దామోదర్ రెడ్డి మాట్లాడుతూ 2015వ సంవత్సరంలో మ్యానుఫ్యాక్చరింగ్ ఎయిర్ గ్రీన్ ఫిల్టర్స్ కంపెనీని పెట్టుకోవడం జరిగిందన్నారు. నరసింహారావు మాట్లాడుతూ తాను మెడ్ పార్కులో పరిశ్రమను. పెట్టుకోవడం జరిగిందన్నారు. రంపచోడవరానికి చెందిన వీర లక్ష్మి మాట్లాడుతూ తాను గిరిజన మహిళ నని 2016 సంవత్సరంలో ఎల్ఈడీ బల్బులు తయారీ పెట్టుకోవడం జరిగిందన్నారు. రాంబిల్లి మండలం పంచదార్ల గ్రామంలో జరిగిన గ్రామసభలో మానవ ..వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు, పార్లమెంట్ సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు, జిల్లా పరిషత్ చైర్పర్సన్ లాలం భావాని, శాసనసభ్యులు పంచకర్ల రమేష్బాబు, పీలా గోవింద సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్, పరిశ్రమల శాఖ కమిషనర్ సిద్ధార్థజైన్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు..

# ఫైర్ సేఫ్టీపై అవగాహన అవసరం

## బోర్లనుంచి పిల్లలను సంరక్షించండి .. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు సూచనలు

## రీజనల్ ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు

విశాఖపట్నం: బోరు బావుల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోకపోవడం వలన ఇటీవల చిన్నారులు చాలామంది మృతిచెందుతున్న విషయం తెలిసిందే కనుక తగు జాగ్రత్తలు తీసుకోవాలని విశాఖ రీజనల్ ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు సూచించారు.

గురువారం రాంనగర్ శ్రీ చైతన్య పాటశాలలో గాజువాకకు చెందిన హేమంత్ రాజా తయారు చేసిన బోర్ సేఫ్టీ పరికరం గురించి స్కూలు విద్యార్థులకు, తల్లిదండ్రులకు తగు జాగ్రత్తల గురించి వివరించారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు పాఠశాల, ఇండ్ల వద్ద ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. బోరు బావిలో చిన్నారులు పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై హేమంత్ తయారు చేసిన పరికరం గురించి వివరించారు. బోరు బావిలో పడిన చిన్నారులను ఏ విధంగా రక్షించాలో తెలియజెప్పే పరికరం ప్రపంచ వ్యాప్తంగా అధునాతన టెక్నాలజీతో విశాఖలోనే మొట్టమొదటి సారిగా ప్రవేశపెట్టడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో చైతన్య ఏజీఎం ఎంవీ సురేష్, ప్రిన్సిపాల్ భానుగణేష్, అగ్నిమాపక సిబ్బంది రాంప్రకాష్, కృపవరం, మాధవనాయుడు, సురేంద్ర ఆనంద్, ప్రశాంత్ కుమార్, ఎన్ గోపీకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.





## సైన్యంలోకి స్వలింగ సంపర్కులను అనుమతించం

ఢిల్లీ: సైన్యంలో స్వలింగ సంపర్కులను అంగీకరించమని భారత ఆర్మీ చీఫ్ బిపిన్ రావత్ వెల్లడించారు. వార్షిక ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న రావత్‌ను విలేకరులు ఈ అంశంపై ప్రశ్నించగా ఆయన ఈ విధంగా సమాధానమిచ్చారు. భారత సైన్యం కొన్ని నిబంధనలకు లోబడి ఉంటుందని, సైన్యంలో స్వలింగ సంపర్కులను అనుమతించమని అన్నారు. గత ఏడాది సుప్రీంకోర్టు స్వలింగ సంపర్కం నేరం కాదని తీర్పు చెప్పిన సంగతి తెలిసిందే. అయితే సైన్యం విషయంలో ఇది పనిచేయదని రావత్ పేర్కొన్నారు. చట్టం కంటే ఆర్మీ ఎక్కువేం కాదు.. కానీ రాజ్యాంగం తమకు కొంత స్వేచ్ఛ ఇచ్చిందని అన్నారు. మేము అంత ఆధునికంగా, పాశ్చాత్యంగా ఉండలేం. ఎల్‌జీబీటీ అంశం సైన్యంలో అంగీకారయోగ్యం కాదన్నారు.









VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com